



నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 13, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# నేడు పుర పోరు.. కౌంటింగ్

ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

సూర్యాపేట జిల్లాలో 350 మందితో పోలీసు బందోబస్తు

నల్లగొండ జిల్లాలో 600 మందితో పోలీసు బందోబస్తు

కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్లు, ఎస్పీలు

కౌంటింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు

కౌంటింగ్ కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువుల నిషేధం


నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** నేడు మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి కౌంటింగ్ నేడు ఉదయం ఏడు గంటలకు కేటాయించిన కేంద్రాలలో కౌంటింగ్ ప్రారంభించ నున్నారు. నల్లగొండ జిల్లాలో 162 వార్డులకు సూర్యపేట జిల్లాలో 141 వార్డులలో నాలుగు వార్డులు ఏకగ్రీవం కాగా 137 వార్డులకు పోలింగ్ జరిగింది. సదరు వార్డులకు సంబంధించి కౌంటింగ్ నేడు ప్రారంభం కానుంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు పై కలెక్టరేట్లో గురువారం రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు కౌంటింగ్ సూపర్వైజర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కౌంటింగ్ విధానం బ్యాలెట్ పేపర్లు వేరు చేయుట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

ప్రతి రౌండ్ లెక్కింపు పూర్తయ్యేసరికి ఫలితాలను సమగ్రంగా నమోదు చేసి సంబంధిత అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలు తీసుకోవాల్సి ఉంటుంది. అనంతరము పరిశీల కుల అనుమతితో విజేతలను ప్రకటిస్తారు. గుర్తింపు కార్డు కలిగిన వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం 7 గంటల వరకు సిబ్బంది లెక్కింపు కేంద్రాలకు చేరుకోవాలి. సీసీ కెమెరాల పర్యవేక్షణలో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. సాధారణ పరిశీలకులు పాండా దాస్ వ్యాలిడిటీ, ఇన్ వ్యాలిడిటీ ఓట్ల గురించి ఆర్వోలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఒకసారి ఒక ఓటును రైట్, రాంగ్ గా నిర్ధారించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణయాన్ని మార్చుకోకూడదని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 163 భిఎన్ఎస్ఎస్ నిషేధ ఆజ్ఞలు అమలులో ఉంటాయి. సూర్యాపేట జిల్లాలో ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద 350 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల వద్ద నిషిద్ధ ఆజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ నరసింహ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మూడంచల భద్రత నిర్వహించనున్నారు. 163 సెక్షన్ నేటి ఉదయం 6 గంటల నుంచి శనివారం ఉదయం 6 గంటల వరకు అమల్లో


2 లో..



2 లో..


అభ్యర్థుల్లో టెన్షన్.. టెన్షన్!

మున్సిపల్స్‌లో అందని పల్స్

చౌటుప్పల్‌లో రాష్ట్ర స్థాయి రికార్డు పోలింగ్

గెలుపుపై ఎవరి ధీమా వారిదే

యాదాద్రి జిల్లాలో ఓటెత్తిన చైతన్యం

# తీర్పు ఎవరి వైపో?

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**

జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ తారాస్థాయికి చేరుకుంది."తీర్పు ఎవ్వరి వైపో?" అన్న ప్రశ్నతో అభ్యర్థులు, పార్టీ శ్రేణులు, ఓటర్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోలింగ్ ముగిసినప్పటి నుంచి కౌంటింగ్ దాకా ప్రతి క్షణం కీలకంగా మారిన వాతావరణం జిల్లాలో కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది.

**అందని పల్స్..**

ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్ల స్పందన ఊహించని విధంగా కనిపించింది. గ్రామీణ ప్రాంతాలతో పాటు


వివరాలు లోపలి పేజీల్లో..





మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మె

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లను

# రద్దు చేయాలి

మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యమై సార్వత్రిక కు పిలుపులో బాగంగా ఉమ్మడి జిల్లాలో సమ్మె విజయవంతం అయ్యింది..ఈ సందర్భంగా కార్మిక ప్రదర్శన నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి ప్లాన్ ప్రకారంగా బ్రిటిస్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ సంపన్నులకు ఊడిగం చేసే నాల్గు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలుగా చేస్తున్నాడని అన్నారు... భారత రాజ్యాంగంలో కార్మిక శాఖ ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ కేంద్రం ఏకీకృత విధానం పేరుతో కేంద్రం కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తుందని అన్నారు.. పని గంటలు పెంచడం, యూనియన్లు పెట్టకుండా కార్మిక సంఖ్య ను పెంచడం, వేతనాల పెంపు యాజమాన్యాల దయ దక్షిన్యాల పై ఆధారపడేటట్లు చేయడం, పి ఎఫ్, ఇ ఎస్ ఐ లాంటివి అడిగే అవకాశం లేకుండా చేయడం లేబర్ కోడుల్లో ఉన్న పచ్చి కార్మిక వ్యతిరేక విధానాలు అని తెలిపారు.

# నేడు పురపోరు కౌంటింగ్

### మొదటి పేజీ తరువాయి..

ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు కు హాజరయ్యే అభ్యర్థులు, ఏజెంట్లు, నిషేధిత వస్తువులు అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంకు బాటిల్స్, పేలుడుకు ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతించరు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన గుర్తింపు కార్డులు ఉన్న వారిని మాత్రమే లెక్కింపు కేంద్రాల్లోకి అనుమతిస్తారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు, బైక్ ర్యాలీలు, డీజే లు, వానసంచా కాల్చడం చేయకూడదు. ఎన్నికల నిబంధనలను ఉల్లంగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. లెక్కింపు కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు, క్యూ ఆర్ డి టీమ్స్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోసల్ బృందాలు, స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉంచారు. నల్లగొండలో కూడా కౌంటింగ్ కు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ప్రశాంతంగా కౌంటింగ్ జరిగేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్ తెలిపారు. మూడంచల భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశారు. 24 గంటలు నిగా ఉంటుంది. స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ ఉంటుంది. నల్లగొండ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు ఆర్జాల బావి కౌంటింగ్ కేంద్రంలో, చిట్యాల, దేవరకొండ, చండూరు, నిడమనూరు మున్సిపాలిటీల కౌంటింగ్ నల్లగొండ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో, మిర్యాలగూడ, హాలియా, నందికొండ మున్సిపాలిటీల కౌంటింగ్ మిర్యాలగూడ మండలం అవంతిపురం మార్కెట్ యార్డులో జరుగుతుంది. ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద ఒక డి.ఎస్.పి అధికారి ఆధ్వర్యంలో 15 మంది సీఐలు 40 మంది ఎస్ఐలు ఇతర సిబ్బందితో కలిపి 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు చర్యలు కూడా తీసుకున్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద గుంపులుగా చేరకూడదు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అభ్యర్థులు వివిధ పార్టీల నాయకులు సహకరించాలని నల్గొండ ఎస్పీ శరత్చంద్ర పవార్ కోరారు. నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్ కౌంటింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆర్ ఓ, ఏ ఆర్ ఓ, కౌంటింగ్ సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపు అనంతరం బండిల్స్ వేసేందుకు డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించి ఆ తర్వాత రెగ్యులర్ ఓట్లను లెక్కిస్తారు. 25 బండిల్స్ చొప్పున కట్టలు కట్టి ఆ తర్వాత ఓట్ల లెక్కింపు చేపడుతారు. చెల్లిన, చల్లని ఓట్లను ఒకటికి రెండుసార్లు లెక్కించిన తర్వాత బాక్స్ లో వేయాలి. రేకౌంటింగ్ కు అవకాశం లేకుండా లెక్కించాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా చర్యలు చేపట్టారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్ ఇద్దరు సూపర్వైజర్లు ఆర్వోలు ఉంటారు. ఎక్కువ వార్డులో ఉన్న చోట పోలింగ్ కేంద్రాల ప్రకారం రౌండ్స్ లెక్కిస్తారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఎలక్ట్రికల్ వస్తువులు అనుమతించరు. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో ఓట్ల లెక్కింపు జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు తగిన ఏర్పాట్లు చేశారు.

# తీర్పు ఎవరి వైపో?

### మొదటి పేజీ తరువాయి..

పట్టణాల్లోనూ పెద్ద ఎత్తున పోలింగ్ నమోదవ్వడం విశేషం. రాజకీయ విశ్లేషకులు కూడా "అందని పల్స్"గా అభివర్ణిస్తున్నారు. ఓటర్లు ఎటు మొగ్గు చూపారన్నది స్పష్టంగా అంచనా వేయలేని పరిస్థితి నెలకొంది.

**చౌటుప్పల్‌లో రాష్ట్ర స్థాయి రికార్డు..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నమోదైన పోలింగ్ శాతం రాష్ట్ర స్థాయిలోనే రికార్డు స్థాయికి చేరడం ప్రధాన ఆకర్షణగా మారింది. ఉదయం నుంచే ఓటర్లు క్యూ కట్టడం, మహిళలు, యువత, వృద్ధులు ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించడం గమనార్హం. అధిక పోలింగ్ వల్ల ఫలితాలపై మరింత ఆసక్తి పెరిగింది.

**ఎవరి ధీమా వారిదే...**

ప్రధాన పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రచారంలో చూపిన ఉత్సాహం, చివరి నిమిషం వ్యూహాలు ఫలిస్తాయని నాయకులు భావిస్తున్నారు. వార్డు స్థాయిలోనూ గట్టి పోటీ నెలకొనడంతో పలుచోట్ల ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. జిల్లాలో ఓటెత్తిన చైతన్యం. యాదాద్రి జిల్లాలో ఓటర్ల చైతన్యం ఈసారి స్పష్టంగా కనిపించింది. అభివృద్ధి, స్థానిక సమస్యలు, పాలనపై ప్రజలు స్పష్టమైన అభిప్రాయం వ్యక్తం చేసినట్లు పోలింగ్ శాతం సూచిస్తోంది. యువత ఓటింగ్‌లో అధికంగా పాల్గొనడం విశేషంగా చెప్పుకోవాలి. ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల తో పాటు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కొనసాగిన ఓటర్ల పోలింగ్ సరళి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కొనసాగింది. రాష్ట్రస్థాయిలోనే అత్యధికంగా పోలింగ్ నమోదైన తీరుపాట్ల రాష్ట్ర ఎన్నికల కమిషన్ సైతం జిల్లా అధికార యంత్రాంగాన్ని ప్రత్యేకంగా అభినందించింది.

**కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు...**

నేటి కౌంటింగ్ ప్రక్రియకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతి టేబుల్ వద్ద మైక్రో ఆబ్జర్వర్లు, వీడియో చిత్రీకరణతో పారదర్శకంగా లెక్కింపు నిర్వహించనున్నారు. ఫలితాలు మధ్యాహ్నానికి స్పష్టత వచ్చే అవకాశముండగా, జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.



# కౌంటింగ్ కేంద్ద్రాల వద్ద పటిష్టమైన భద్ద్రత ఏర్పాటు

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఈనెల 13వ తేదీ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. డీజేల వినియోగం, బాణాసంచా కాల్చడం వంటివి కూడా నిషేధమని తెలియయజేశారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్ట్రాంగ్ రూంల వద్ద పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల పరిసర ప్రాంతాలను డాగ్ స్క్వాడ్, బాంబుస్క్వాడ్స్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని మూడు మున్సిపాలిటీల పరిధిలో పకడ్బందీగా 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని అన్నారు. అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరయ్యే అధికారులు నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటిల్స్, పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఎన్నికల అధికారులు జారీ చేయబడిన గుర్తింపు కార్డులు ఉన్న వారికి మాత్రమే లెక్కింపు కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన సాగాలి

### ఐటీడీఏ పీవో రాహుల్

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ టు లోని అంశాలు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ అన్నారు గురువారం దుమ్ముగూడెం మండలంలోని మారుమూల చత్తీస్గడ్ రాష్ట్రంకు సరిహద్దునున్న లింగాపురం, రాజ గుంపు జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును మరియు తానే స్వయంగా పిల్లల చేత బోర్డుపై వ్రాయించి వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు మరియు చతుర్వేద ప్రక్రియలలో వెనుకబడి ఉన్నట్లు ఆయన గమనించి అసంతృప్తి వ్యక్తం చేశారు నెల రోజుల తర్వాత తప్పనిసరిగా ఈ పాఠశాలను సందర్శిస్తానని, ఈ లోపల పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండకుండా చూసి పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు తెలిపారు అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించాలని ఉపాధ్యాయులు ప్రతిరోజు వచ్చేలా చూడాలని ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకురవాలని మరల ఈ గ్రామం సందర్శించినప్పుడు తప్పనిసరిగా గ్రామంలోని పెద్దలు, పిల్లల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తానని ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని, సంబంధిత ఎస్సిఆర్పి క్రమం తప్పకుండా ఉద్దీపకంలోని ప్రతి అంశం ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది తనిఖీ చేయాలని మారుమూల ప్రాంతాలలో ఉన్న జిపిఎస్ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ సి ఆర్ పి విటల్ బాబు, ఉపాధ్యాయులు ముత్తమ్మ, చరణ్ కుమార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు

# వర్షపు నీటిని ఒడిసి పట్టి ఇంకుడు గుంతల ద్వారా భూ గర్భజలాలు పెంచేలా అందరూ కృషి చేయాలి

### జిల్లా జడ్జి జి రాజగోపాల్, జాల సత్యనారాయణ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి

**ఖమ్మం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కోర్టు ప్రాంగణం లో ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతులపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డాక్టర్ జాల సత్యనారాయణ గారు కోర్టు ఆవరణలో అనుకూలమైన ప్రదేశాన్ని ఎంపిక చేసి ఇంకుడు గుంత నిర్మాణం కోసం జిల్లా జడ్జి శ్రీ రాజగోపాల్ గారు శ్రీ జాల సత్యనారాయణ, స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ న్యాయవాది చల్లా కోటయ్య తో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ డి రమేష్ కుమార్ విశ్రాంత ఉపసంచాలకులు భూగర్భ జలవనరుల శాఖ, న్యాయమూర్తులు, న్యాయవాదులు, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్, కోర్టు సిబ్బంది తదితరులు




పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ రాజగోపాల్ మాట్లాడుతూ సహజ వనరుల సంరక్షణ కోసం స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చల్లా కోటయ్య చేస్తున్న సేవలు నేడు అవసరమైనవి, అమూల్యమైనవి అభినందనీయం అన్నారు. సమాజం స్వచ్ఛంద సేవకులను ఎల్లప్పుడూ ఆదరిస్తుంది అన్నారు. మంచి కార్యక్రమాలకు మా వంతు సహకారం ఉంటుంది అన్నారు. సమాజోద్ధరణ కార్యక్రమాలకు కొంత సమయాన్ని భవిష్యత్ తరాల కోసం కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం మరియు వాటి నిర్వహణ పద్ధతులు సాంకేతిక సలహాలు సూచనల కోసం డాక్టర్ జాల సత్యనారాయణ 9989985102, లేదా డాక్టర్ డి రమేష్ కుమార్ 9866631720 చరవాణి ద్వారా సంప్రదించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి దిలీప్ చౌదరి, వెంకట్ గుప్తా, నేరేళ్ల శ్రీనివాస్, కొల్లి సత్యనారాయణ, ఎం నిరంజన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నకాపర్తి పిట్టంపల్లి మట్టి రహదారి మరమ్మత్తులతో వాహనదారులకు ఉపశమనం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :





చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి – పిట్టంపల్లి గ్రామాల మధ్య ఉన్న మట్టి రహదారి ఇటీవల వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణం కష్టసాధ్యంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్న వందలాది మంది వాహనదారులు ఇబ్బందులు పడుతూ, వాహనాలు సైతం దెబ్బతింటున్నాయి. కొందరు అదుపుతప్పి గుంతలలో పడి గాయాలపాలయ్యారు. మరికొందరు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందయ్య యాదవ్ వెంటనే స్పందించి, చిన్నకాపర్తి గ్రామ శివారు వరకు ఉన్న రహదారిలోని గుంతలలో మట్టి పోయించి చదును చేయించారు. ప్రజల సౌకర్యమే తనకు ప్రాధాన్యమనే తత్వంతో ఆయన స్వయంగా పనులను పర్యవేక్షిస్తూ వాహనాల రాకపోకలకు అనుకూలంగా మారుస్తూ చర్యలు చేపట్టడంతో వాహనదారులకు కొంత ఉపశమనం కలిగింది. అదేవిధంగా పిట్టంపల్లి సర్పంచ్ అందె అండాలు రాములు కూడా స్పందించి, గత మూడు రోజుల క్రితం పిట్టంపల్లి గ్రామ శివారు వరకు ఉన్న రహదారిలోని గుంతలలో మట్టి పోయించి మరమ్మత్తు పనులు చేయించారు. గ్రామాల మధ్య సమన్వయం ఉండాలని భావించి, ప్రజల, వాహనదారుల కష్టాన్ని తమ కష్టంగా భావిస్తూ తక్షణ చర్యలు చేపట్టారు. రెండు గ్రామాల సర్పంచ్‌లు, పాలకవర్గం సభ్యులతో కలిసి కృషి చేయడం వల్ల ఇప్పుడు ఆ రహదారి ప్రయాణానికి కొంత అనుకూలంగా మారింది. గ్రామస్తులు, వాహనదారులు ఇద్దరు సర్పంచ్‌లతో పాటు పాలకవర్గాల సేవా తత్వాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలి అని నిరూపించిన ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. భవిష్యత్తులో ఈ రహదారికి శాశ్వత సీసీ రోడ్ లేదా బీటీ రోడ్ గా నిర్మించేందుకు కృషి చేయాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. వార్డు సభ్యులు రుద్రారపు లక్ష్మణ్, రొండి నర్సింహా, దేశపాక మధు, పెరిక నాగరాజు మాజీ ఉప సర్పంచ్ ఆవుల రమేష్, నాయకులు వలిగొండ సత్యనారాయణ, బెల్లంకొండ రఘు, పల్లపు ప్రశాంత్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## వెలిమినేడులో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ప్రశాంతం

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :





కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో సీపీఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఈసందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గ్రామంలో ఉపాధి హామీ పనులను నిలిపివేశారు. అదేవిధంగా కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, జాతీయ విత్తన చట్టాలను, విద్యుత్ సంస్కరణలను రద్దు చేసి కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం గ్రామ కూడలిలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగాన్ని తగ్గించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతోందని ఆరోపించారు. పథకం పేరులో మార్పులు చేయడం, నిధుల భారం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకోవాలని నిర్ణయించడం ద్వారా భవిష్యత్తులో నిధుల కేటాయింపులు తగ్గించి పథకాన్ని ఎత్తివేసే కుట్ర జరుగుతోందని విమర్శించారు. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం మరింత పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంలో మాదిరిగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ, కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నెలికంటి నరసింహా, నాతి వెంకటరామయ్య, పంది నరేష్, దేశగోని నరసింహా, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి శంబయ్య, ఆడెపు రమేష్, బొడ్డుపల్లి శ్రీను, అరూరి దుర్గయ్య, చిరగోని లింగయ్య, కందాటి యాదిరెడ్డి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని చెరువు గట్టు గ్రామ సర్పంచ్ నేతగాని కృష్ణ సూచించారు. గురువారం మండలం లోని చెరువుగట్టు ఆవాస గ్రామం గుమ్మల బావి గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కళ్యాణం కొరకు ముస్తాబు చేస్తున్న ఆలయాన్ని గ్రామ ఉపసర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని,అందుకు తగిన ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇష్టంగా కష్టపడాలి...

## ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయాలి...

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** పదవ తరగతి విద్యార్థులు ఇష్టంగా కష్టపడి చదువుకోవాలని, ఒత్తిడి లేకుండా లేకుండా పరీక్షలు రాయాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కోడె సతీష్ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, లయన్ వెదుళ్ళ అంజిరెడ్డి చే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెట్రీ బాక్సులు అందజేసి మాట్లాడారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్ కోడే సతీష్ వైస్ డిస్టిక్ గవర్నర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదువుకోవాలని, భయపడకుండా పరీక్షలు రాయాలని కోరినారు. లయన్ ఎదుళ్ల అంజి రెడ్డి పదో తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలని, మంచి ర్యాంకులు సాధించాలని కోరినారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నల్గొండ జమ్స్ అధ్యక్షులు లయన్ కొప్పు రాంబాబు, జోనల్ చైర్మన్ లయన్ కర్నాటి విష్ణు,చాప్టర్ అధ్యక్షులు ఊరుకొండ ప్రభాకర్ రెడ్డి, లయన్ రామ్మోహన్రావు, గంట శ్రావణ్ రెడ్డి,పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు హిమజ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యం

ఈదులూరు సర్పంచి ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్



**కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త,** ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యమని ఈదులూరు సర్పంచి ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఈదులూరు లో కృష్ణ మంచినీటి మినీ ట్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో కృష్ణా జలాలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక పైప్లైన్ ద్వారా మినీ ట్యాంక్ ని నింపి కృష్ణా జలాలను అందించడం జరుగుతుందన్నారు. కృష్ణా జలాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఈదులూరు ఉప సర్పంచ్ చింత నాగార్జున, వార్డ్ సభ్యులు నలమాద సైదులు, మురారి సైదమ్మ, శ్యామల తుకారం, నామ ప్రశాంత్, చింత మంజుల, బీసం మహేష్, దండంపల్లి శ్రీను, పొన్న రమేషు, దేవి రెడ్డి పద్మ, సూరారపు అనిత, తూర్పాటి లక్ష్మి, మాజీ ఎంపిటిసి తవిడబోయిన భవాని, మాజీ సర్పంచ్ పున్న ఆగయ్య, వివిధ పార్టీల నాయకులు నకిరేకంటి నరసింహా, గాజుల బుచ్చమ్మ, దాసరి కృష్ణయ్య, గుండు అంజయ్య, మారబోయిన అంజయ్య, నకిరేకంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే వైద్యం

## గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12



గ్రామ ప్రజల అభివృద్ధికి నిత్యం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేసే నాయకులు మరో కార్యక్రమంతో గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఎల్లెందుల లింగస్వామి గ్రామ ప్రజలకు అన్ని సౌకర్యాలు మౌలిక వసతులు కల్పించడం తోపాటు వారి ఆరోగ్య పరిరక్షణ కూడా అత్యంత ఆవశ్యక మని భావించి నల్గొండకు చెందిన ఐకాన్ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం గ్రామంలో ఏర్పాటు చేశారు. అన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, మందులను అందజేశారు. నూతన పాలకవర్గం ఏర్పాటు తర్వాత గ్రామంలో మెగా వైద్యం శిబిరం ఏర్పాటు చేసి అందరికీ వైద్య సలహాలు,మందులను అందించినందుకు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వైద్యులు డా.శశాంక్ ను శాలువాలతో వారు ఘనంగా సత్కరించి తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు,స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన యూనియన్ సభ్యులు

డ్రైవర్ యూనియన్ తరఫున ఆర్థిక సహాయం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** మండలంలోని గోపలాయపల్లి గ్రామానికి చెందిన బైరబోయిన ఆంజనేయులు అకాల మరణం చెందడంతో, వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో గోపలాయ పల్లి డ్రైవర్ యూనియన్ సభ్యులు కలిసి వారి కుటుంబానికి అండగా నిలిచారు. డ్రైవర్ యూనియన్ తరఫున రూ.55,000/ (యాభై ఐదు వేల రూపాయలు) నగదును ఆర్థిక సహాయంగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ, ఆంజనేయులు కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. గ్రామంలో ఐక్యతకు నిదర్శనంగా డ్రైవర్ యూనియన్ సభ్యుల ఈ సహాయం అందరికీ ఆదర్శవంతంగా నిలిచింది.

## బేతవోలులో చాకలి అయిలమ్మ విగ్రహాష్కర ణ



**చిలుకూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

మండలంలోని బేతవోలు గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఆయిల్ అమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ వట్టికూటి నాగయ్య దంపతులు, ముసుగుల వీరారెడ్డి దంపతులు, సాయిలి నవీన్ వర్మ దంపతులు దాతల సహకారంతో నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ విగ్రహాన్ని స్థానిక సర్పంచ్ వట్టికూటి నాగయ్య, చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత ఆయిల్ అమ్మ లు ఆవిష్కరించారు. సాకలి అయిలమ్మ ఒక్క సాకలి కులానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన వ్యక్తి అని ప్రతి ఒక్క ఆడపిల్లను చాకలి ఐలమ్మ ల పెంచాలన్నారు. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం దాతలను రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇట్టి మల్ల ఏడుకొండలు, బిజెపి నాయకులు బత్తిని శ్రీనివాస్, సిపిఎం నాయకులు వీరమల్లి, పోరండ్ల మట్టయ్య,, రామకృష్ణ రజక సంఘ కమిటీ సభ్యులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు

## హమాలీ రేట్లు తక్షణమే పెంచాలి....



**కోదాడ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఉన్న స్టేట్ వేర్ కార్పొరేషన్ హమాలీల ఎగుమతి దిగుమతి రేట్లు తక్షణమే పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించబడింది. ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ హమాలీల రేట్లు పెంచే విషయంలో కాంట్రాక్టర్లు, ప్రభుత్వ ము నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారన్నారు. కాలయాపన చేయకుండా హమాలి రేట్లను తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. పెంచే విషయంలో ఆర్డివో చొరవ తీసుకోవాలని, కాంట్రాక్టర్లను పిలిపించి చర్చల ద్వారా రేట్లు పెంచాలని ఈ ఎస్ ఐ, పిఎఫ్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేసారుపలు డిమాండ్ తో కూడిన మెమొరాండాన్ని ఆర్డిఓ సూర్యనారాయణ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాంపాటి నాగయ్య, ధీరావత్ సైదా, మహేష్, శ్రీను, జె వెంకన్న,జి బాబు,ఎస్కే ఉప్పల్, జి చిన్న సైదులు, ఈ వెంకన్న,బి రమేష్ పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**మునగాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి శ్రీరాములు, సిఐటియు జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సీతారాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సారెడ్డి రెడ్డి రాఘవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సోంపంగు జానయ్య, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గణపవరం క్రాస్ రోడ్‌లో గురువారం ధర్నా నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్ముతూ దేశ సార్వభౌవత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని జీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తెచ్చిన విత్తన విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, వివోఏ, ఆశ వర్కర్స్, మధ్యాహ్నం భోజనం, భవన నిర్మాణ,హమలి కార్మికుల సమస్యల ను పరిష్కరించాలని వారికి కనీస వేతనం 26వేలు నిర్ణయించాలని కోరారు. ఆశలకు ఫిక్స్డ్ వేతనం నిర్ణయించి వేతనాలు ఇవ్వాలని సెర్ప్ ద్వారా కనీస వేతనం నిర్ణయించి ఇవ్వాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, మధ్యాహ్నం భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న క్లైయిమ్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం ప్రతి కార్మికులకు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలోఆరే రామకృష్ణారెడ్డి, కోల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నాగరాజు, బాలకృష్ణారెడ్డి, ఎల్. నాగార్జున, ఎం వెంకన్న, ఏ మైసయ్య గౌడ్, బి రవి, రేణుక, ఉదయమ్మ, రాములమ్మ, నాగలక్ష్మి,నందిగామ సైదులు, కిన్నెర వెంకన్న, పాల్గొన్నారు.

## నడిగూడెంలో సమ్మె విజయవంతం



**నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

:దేశవ్యాప్త సమ్మె లో భాగంగా మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు షేక్ సుభాని అధ్యక్షతన గురువారం నడిగూడెం బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి ఎంపీ ఓ విజయ కుమారికి వినతి పత్రం అందజేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల ర్యాలీకి సిపిఎం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిపి వర్కర్స్ యూనియన్ మండలాధ్యక్షుడు సుభాని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని ఈ కోడ్ వల్ల కార్మికులపై పనిభారం అధికమైతుందని అదేవిధంగా కార్మికులకి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కనీసం కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఎటువంటి ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించలేదన్నారు. అదేవిధంగా కార్మికుడు ప్రమాదవశాత్తు చనిపోతే దహన సంస్కారాలకి 20 వేల రూపాయలు తక్షణ సహాయం కింద ఇవ్వాలని వారు డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న గ్రామ పంచాయతీ వర్కర్లు నందిపాటి వెంకన్న, నాగరాజు, రాజుల రామయ్య, చాపల వెంకన్న, ప్రమోదు, మధుసూదన్,శీను ఎర్రన్న, వీరస్వామి, సక్కుబాయమ్మ, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల ప్రారంభం



**నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

:మండలంలోని ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీమతి ధారావత్ వరలక్ష్మి వెంకట రమణ , ఉపసర్పంచ్ బానోతు ప్రమిల , వార్డు సభ్యుడు ధారావత్ అప్రు , పంచాయతీ కార్యదర్శి శ్రీ శోభన్ వర్మ గారు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరాంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎక్లాశ్ఖాన్‌పేట తండా నూతన గ్రామ పంచాయతీ ద్వారా స్థానికంగా పనులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో 100 రోజుల ఉపాధిని 125 రోజులకు పెంపు చేయడం జరిగిందని వెల్లడించారు. మహిళలుపురుషులకు సమాన వేతనం చెల్లించడం ఈ పథకంలోని ముఖ్య లక్షణమని తెలిపారు. ఉపాధి పొందిన కార్మికులకు వేతనాలు 60 రోజులలోపుగా పారదర్శకంగా నేరుగా బ్యాంక్,పోస్ట్ ఆఫీస్ ఖాతాల్లో జమ చేయబడతాయని పేర్కొన్నారు. పని కోరిన వారికి జాబ్ కార్డు ఆధారంగా ఉపాధి కల్పించబడుతుందని తెలిపారు. పని ఇవ్వలేని పరిస్థితిలో నిరుద్యోగ భృతి చెల్లించే విధానం కూడా అమల్లో ఉందని వివరించారు. పథకం అమలు పారదర్శకంగా కొనసాగేందుకు సోషల్ ఆడిట్ నిర్వహించబడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధి, నీటి సంరక్షణ, చెరువుల మరమ్మతులు, మట్టి పనులు, వన సంరక్షణ తదితర అభివృద్ధి కార్యక్రమాలు ఈ పథకం కింద చేపట్టబడతాయని అధికారులు పేర్కొన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.




## మెగా కంటి వైద్య శిబిరం



**నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

:సర్వేంద్రియణం నయనం ప్రధానం అనే సూక్తి ప్రకారం ప్రతి ఒక్కరికీ కళ్ళు ముఖ్యమని, కళ్ళు ఉంటే అన్నీ ఉన్నట్లేనని సిరిపురం గ్రామసర్పంచ్ వెంపటి రామారావు తెలిపారు. మెగా కంటి శస్త్ర చికిత్స శిబిరం ద్వారా 200 మందిని పరీక్షించి 80 మంది కంటికి సంభందించిన ఆపరేషన్ నిమిత్తం గుర్తించుట జరిగింది. క్యాంపు నిర్వహించిన స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ వారిని అభినందనలు తెలిపారు .కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాసాని విమల వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రాంపెల్లి సతీష్, మాజీ ఎంపీటీసీ కస్తూరి లక్ష్మయ్య, వైస్ సర్పంచ్ కొత్తపల్లి రమేష్ నాయకులు వాటిట్కో చలపతి, యుగంధరరెడ్డి, రేలా ఇంద్రారెడ్డి, స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కొండలే రవికుమార్, ఒరుగంటి వెంకటేశ్వర్లు, చీదెల్లా హన్మంతరావు,స్వర్ణభారతి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్, ఒరుగంటి కిట్టు పాల్గొన్నారు.

## నాయకుల సంతాపం

**నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు నేలమర్రి రాములు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు వీరాంజనేయులు, ఏనుగుల మోహన్రావు, అప్పారావు, కృష్ణ సాగర్ వీరబాబు , పవన్ ,నేలమర్రి కోటయ్య ,తిరపయ్య , నాగేష్ , శ్రీను, శంకర్ , వెంకటేశ్వర్లు,తదితరులు నివాళులర్పించి, పార్థివ దేహం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాములు మృతి కుటుంబానికి ,సిపిఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు.

## యూరియా యాప్ రద్దు చేయాలని ధర్నా



**నడిగూడెం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

:యూరియా యాప్ రద్దు చేయాలని రైతులు గురువారం మండల కేంద్రంలో పిఎసిఎస్ ముందు రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. యూరియా పొందేందుకు యాప్ విధానాన్ని రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే యూరియా సరఫరా చేయాలని కోరారు. సకాలంలో యాప్ లో బుక్ కావడం లేదని రైతులు రాస్తారోకో నిర్వహించారు. సాంకేతిక సమస్యలు, నెట్వర్క్ సమస్యలతో యూరియా కట్టలు పొందలేకపోతున్నామని, స్లాట్ బుక్ చేసిన సెకండ్ లోనే నో స్టాక్ చూపిస్తుందని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా చేసిన వారిలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, గుండు శ్రీను, నక్క సైదులు, జాన్మియా, వందనపు చంద్రమోహన్, గునుగుంట్ల పోతురాజు, గునుగుంట్ల బుచ్చిరాజు, వట్టి మహేష్, నక్క మహేష్, మెడిసిన్ మెట్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన సెంట్రల్ సెక్రటేరియట్ అధికారులు

**నాగార్జునసాగర్ ప్రభాతవా ఫిబ్రవరి,12**

నాగార్జునసాగర్ ను గురువారంనాడు కేంద్ర సెక్రటేరియట్కు సంబంధించి 70 మంది( అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్) అధికారుల బృందం ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్ కేసరి ఆధ్వర్యంలో సందర్శించారు. హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు. శిక్షణలో భాగంగా రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారు.. ఈ పర్యటనలో భాగంగా నాగార్జునసాగర్ సందర్శించిన వీరు తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జునకొండ పురావస్తు మ్యూజియం సందర్శించారు. అనంతరం నాగార్జునసాగర్ డ్యాం ను, బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ చరితవనం, ధ్యానవనం, స్థూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. మహా స్థూపం లోని ధ్యాన మందిరంలో కొద్దిసేపు



ధ్యానం చేశారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జున కొండ, నాగార్జునసాగర్ డ్యాం,బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రెటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రోషన్ కుమార్ స్థానిక ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వేణు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## మహాశివరాత్రి సందర్బంగా బ్రహ్మంగారిఐదురోజుల ఆధ్యాత్మిక మహోత్సవాలు

**. నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 12**

స్థానిక పైలాన్ కాలనీ లోని శ్రీ శ్రీ శ్రీ జగద్గురుమద్విరాట్పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా 62వ వార్షిక మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఉత్సవాలు ఫిబ్రవరి 12 నుండి 16 వరకు వైభవంగా జరగనున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు పరిపూర్ణ శాస్త్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 48సంవత్సరాలుగా ఆలయ అర్చకులు. కీర్తిశేషులు. వీరయ్య ఆధ్వర్యంలో పంచ ముఖి ఆంజనేయస్వామి, కాశీ విశ్వనాథ సాంబశివుడు, నవగ్రహాలు పూజలు నిర్వహించటం. అనంతరం తన కుమారుడైన పరిపూర్ణ శాస్త్రి 2024 నుండి అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ 2026 సంవత్సరం నుండి తన ఆధ్వర్యంలోవెంకటేశ్వర స్వామి, వారాహి, లక్షీ ్మదేవి విద్యా



సరస్వతి,విగ్రహ ప్రతిష్టలు జరిపి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, నాగబంధనం, పల్లకి సేవలు, అన్నదాన కార్యక్రమాలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని బ్రహ్మంగారి తిరునాళ్ల జాతర ఉత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొననున్నారని తెలిపారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందాలని భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**మోతె, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త..**




దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షుడు నవిల నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీగా వెళ్లి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర, సిఐటియు మండల కన్వీనర్ దోసపాటి శ్రీను మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై పనిభారం పెరిగిందని, కనీస వేతనంగా రూ.26 వేల చెల్లించాలని కోరారు. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుల దహన సంస్కారాలకు రూ.20 వేల తక్షణ సహాయం అందించాలని కోరారు.ర్యాలీలో యూనియన్ నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పల్లకీసేవ-అన్నదానం



**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త):**

అర్వపల్లి సాయిబాబా దేవాలయంలో గురువారం నిర్వహించిన పల్లకీసేవ భక్తుల పాల్గొనికతో భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారిని పల్లకిపై ఊరేగించగా ఆలయ ప్రాంగణం హర్షోల్లాసాలతో మార్మోగింది. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆర్ఐ జలంధర్ దంపతులు శ్రద్ధాభక్తులతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, మండల వైద్యాధికారి బిచ్చు నాయక్, ఏపీఎం రాంబాబు,భక్తులు దాసరి ఉషయ్య సునంద దంపతులు, ఉట్కూరి వెంకటేష్, కొప్పోజు అశోక్,భైరబోయిన సంతోష్, ఈశ్వరి వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమాన్ని అర్చకుడు గిరి సాయిరాం పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.

## కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడులను రద్దు చేయాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి, 12, ప్రభాతవార్త**

:మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా కార్మిక సంఘాలు ఐక్యమై సార్వత్రిక కు పిలుపులో బాగంగా సూర్యాపేట జిల్లాలో సమ్మె విజయవంతం అయ్యింది..ఈ సందర్భంగా కార్మిక ప్రదర్శన వాణిజ్య భవన్ నుండి కొత్త బస్టాండ్ వరకు వందలాది మంది కార్మికులు ప్రదర్శనలో పాల్గొన్నారు..ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ 2014 లో బీజేపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన దగ్గర నుండి ప్లాన్ ప్రకారంగా బ్రిటిస్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ సంపన్నులకు ఊడిగం చేసే నాల్గు లేబర్ కోడులను తెచ్చి కార్పొరేట్ కంపెనీలకు కట్టు బానిసలుగా చేస్తున్నాడని ఆయన అన్నారు... శుక్రవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యం జరిగిన ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు... గం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా మోదీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు, విత్తన చట్టం , విద్యుత్ సవరణ చట్టం, జీ రామ్ జీ పథకం రద్దు కొరకు గ్రామ స్థాయి దాకా పోరాటాలను తీసుక వెళ్ళాలని, నూటికి 70 శాతం గ్రామీణ రైతాంగం, వ్యవసాయ కూలీలు ఆధారపడి జీవిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని స్కీం గా మార్చి చట్టానే లేకుండా మోదీ ప్రభుత్వం ‘అధ్యక్షురాలు బొలిశెట్టి భాస్కరమ్మ, సిఐటియు సూర్యాపేట పట్టణ కో కన్వీనర్ శివకృష్ణ కుమార్, పెయింటర్ యూనియన్ పాముల ఉపేందర్, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నీలా శ్రీనువాస్, ఎల్ఐసి యూనియన్ అధ్యక్షుడు ప్రభాకర్, రాములు, సంజీవ, పింఛన్ దారుల సంఘం జిల్లా కార్యదర్శి మన్నెం యాదగిరి,సత్యనారాయణ,ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కవిత,ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, ప్రయివేట్ టీచర్ల సంఘం జిల్లా కార్యదర్శి జె నరసింహ రావు, ఐఎఫ్టియు జిల్లా నాయకులు కునుకుంట్ల సైదులు, సామ నర్సిరెడ్డి, గ్రామ పంచాయతీ యూనియన్ అద్యక్షుడు గంగరాజు, వీరాస్వామి, సిఐటియు జిల్లా నాయకులు యాతకుల వెంకన్న, వలపు దాసు సాయి కుమార్, మామిడి సుందరయ్య, వీరబోయిన రవి, బొమ్మిడి లక్షీ ్మనారాయణ,పాల్గొన్నారు




## అసంఘటితతరంగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా

**త్రిపురారం, ఫిబ్రవరి 12. ప్రభాతవార్త:.**

అసంఘటిత ( భవన నిర్మాణ ) కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల అధ్యక్షులు మామిడి నాగయ్య అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన సంఘ సమావేశంలో సంఘం మండల గౌరవ సలహాదారు నగిరి వెంకన్న, బైరం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శాఖ సభ్యత్వం గల భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డులతో పాటు బీమా సౌకర్యం ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించేందుకు అందరి సహకారంతో సంఘం తరఫున కృషి చేస్తామ న్నారు. సంఘం నూతన ప్రధాన కార్యదర్శిగా చింతకుంట్ల సురేష్, కార్యవర్గ సభ్యులుగా పల్లాపున్నయ్య, మహంకాళి మహేష్, యాదగిరి, లక్షి ్మనారాయణ, శ్రీను, రహీం, గిరి, మాజీ అధ్యక్షులు మాసారపు రామకృష్ణ తదితరులున్నారు .

## కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

**త్రిపురారం,ఫిబ్రవరి 12. ప్రభాతవార్త:.**



అసంఘటిత రంగాలతో పాటు అన్ని రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కులను హరిస్తున్న నాలుగు నల్ల చట్టాల ( లేబర్ కోడ్)ను రద్దు చేయాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను అన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను మంటగలిపేలా యూనియన్లు పెట్టుకోవద్దని పని గంటలు పెంచుతూ యాజమాన్యాలకు మద్దతు తెలిపే కార్మిక చట్టాలను రద్దు చేయాలని, ఉపాధి హామీ పథకం కింద 200 రోజులు పని దినాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాసే కేంద్ర ప్రభుత్వ విధానాలపై కార్మిక సంఘాలు సంఘటితంగా పోరాడుతాయన్నారు. వివిధ కార్మిక సంఘాల బాధ్యులతో పాటు సిఐటియు మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి, కొప్పు వెంకన్న, ల్యాబ్ శీను, సత్యనారాయణ, బైరం శ్రీను, సురేష్, లచ్చయ్య, భద్రమ్మ, పుష్పలత, ధనలక్షి ్మ తదితరులున్నారు.

## విద్యార్థులు కష్ట పడి కాదు ఇష్టపడి చదవాలి




**పెద్దవూర ఫిబ్రవరి 12 ప్రభాత వార్త**

విద్యార్థులు కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని ఏ టి డి ఓ శ్రీనివాస్ అన్నారు. గురువార మండల కేంద్రం లోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో పెద్దవూర , తిరుమలగిరి, అనుముల మండలాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు కెరీర్ గార్డెన్స్ బై మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏటీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలన్నారు. పరీక్షల సమయంలో ఏలాంటి ఒత్తిడికి గురి కావద్దని అన్నారు. చదువుతో దేనినైనా సాధించవచ్చని పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలకు ఏలా ప్రిపేర్ అవ్వాలి, తర్వాత తీసుకోవాల్సిన కోర్సులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎసిఎంఓ డివి నాయక్, ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాలాజీ, మోటివేటర్ రవికుమార్, వార్డెన్లు బాలకృష్ణ, అహల్య, సుధాకర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**మర్రిగూడ, ఫిబ్రవరి 12: ప్రభాతవా**

కార్మికులకు మరణ శాసనాలుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా మర్రిగూడలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం మర్రిగూడ బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బుర్ర శేఖర్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను హరిస్తున్నాయని ఆరోపించారు. విద్యుత్ సవరణ చట్టం, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పేరు మార్పు, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసీలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి వంటి నిర్ణయాలు దేశ ప్రజలకు హానికరమని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతులు, కూలీలు, కార్మికులు, చిన్న వ్యాపారులపై అనేక ప్రజావ్యతిరేక చట్టాలు అమలు చేస్తున్నదని వారు విమర్శించారు. ఈ విధానాలు అమలైతే సాధారణ ప్రజలకు జీవనోపాధి కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా దేశ సంపదను అప్పగిస్తున్నారని ఆరోపిస్తూ, ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో వామపక్ష కార్మిక సంఘాలు ఐక్యతతో పోరాటాలు తీవ్రతరం చేస్తాయని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం




మండల అధ్యక్షుడు జక్కల అంజయ్య, జిల్లా నాయకులు బాలకిషన్, గీతా పనివాళ్ల సంఘం జిల్లా నాయకులు ఎరుకల నిరంజన్, సీఐటీయూ మండల అధ్యక్షురాలు మట్టం భాగ్యమ్మ, కార్యదర్శి జంపాల వసంత, అంగన్వాడీ సంఘం నాయకులు కే.రజిత, సువర్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నీలకంఠం రాములు, గ్రామపంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షుడు రామావత్ రాజు నాయక్, కార్యదర్శి నక్క నరసింహ, చింతపల్లి మండల అంగన్వాడీ నాయకులు గౌరారం లక్ష్మి, అబ్బ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## చంద్రమ్మకు ఘన నివాళి

**మర్రిగూడ ఫిబ్రవరి 12ప్రభాతవా**

త్తానదారుపల్లి గ్రామానికి చెందిన సిపిఐ శాఖ మాజీ కార్యదర్శి కర్నాటి అంజయ్య తల్లి కర్నాటి చంద్రమ్మ పార్థివ దేహానికి సిపిఐ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, మండల కన్వీనర్ బుర్ర శేఖర్, మండల కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్ గౌడ్, జక్కల అంజయ్య, శాఖ కార్యదర్శి అబ్బనగోని కృష్ణయ్య, చంద్రయ్య, దేవేందర్, మల్లయ్య, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు. కర్నాటి చంద్రమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ప్రార్థించారు.

# ఉద్యోగ భద్రతలేని లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలి

కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసే కుట్ర..

**చింతపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజా,రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ 10 కేంద్ర,రాష్ట్ర కార్మికసంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా చింతపల్లి మండలంలో అంబేద్కర్ విగ్రహం ముందు అంగన్వాడీ,ఆశా వర్కర్లు,సిపిఐ, సిపిఎం, ఏఐఎస్ఎఫ్నాయకులు కార్మిక వర్గం ఆధ్వర్యంలో సమ్మె చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికసంఘాలు,కార్మికచట్టాలు లేని దేశంగా మార్చాలని,కార్మికుల్ని పెట్టుబడి దారులు,పారిశ్రామికవేత్తలు,కార్పొరేట్లకు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న




29కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని వాటికి వ్యతిరేకించామని,కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్కోడ్స్ అమలుతో కార్పొరేట్ల ప్రయోజనాలు, వారిలాభాలు పెంచాలని చూస్తుందన్నారు.ఈ లేబర్ కోడ్స్ వల్ల కార్మికుల అన్ని ప్రయోజనాలు కనుమరుగవు తాయని, సామాజిక భద్రత కోల్పోతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక,కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని,లేబర్ కోడ్స్ రద్దు అయ్యేవరకు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.సమ్మెతోనే పాలకవర్గానికి సమాధానం చెప్పాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోజు మల్లయ్య,సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు,చింతపల్లి సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య,మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్రావు,సీపీఐ మండల కౌన్సిల్ సభ్యులు యాచారం శ్రీశైలం,సీత యాదయ్య,ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శంశోద్దిన్,డివిజన్ అధ్యక్షుడు వట్టేపు శివకుమార్,సిపిఎం నాయకులు ఉడుకుంట్ల రాములు,పోలే యాదయ్య,ఆశావర్కర్లు రమాదేవి,నరిత,జయంమ్మ,భారతమ్మ, వీణ,అలివేలు,పద్మావతి,అంజలి,సల్మా,బక్కమ్మ, ఆశావర్కర్లు పార్వతి,పద్మ,విమల, అంజమ్మ, పుష్పలత,మల్లీశ్వరి,సునీత,లావణ్య,వెంకటమ్మ,జ్యోతి,అస్మా బేగం,చంద్రకళ,వ్యవసాయ మార్కెట్ కార్మికులు సిద్ధ వెంకటయ్య, కృష్ణయ్య, యాదయ్య,హరికృష్ణ,రామయ్య, పర్వతాలు, అబ్బయ్య,గిరి పాల్గొన్నారు.

## శివాలయ దేవస్థానానికి రూ.51,116 విరాళం

**మర్రిగూడ/గట్టుప్పల్ ఫిబ్రవరి12 ప్రభాతవా**



గట్టుప్పల్ శివాలయ దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న అన్నప్రసాద కార్యక్రమానికి రూ.51,116 విరాళం అందింది. లాస్య, నిషిత్ పేర్లపై విరాళం సమర్పణవీరమల్ల యాదయ్య-యాదమ్మ కుమారుడు, తేరటుపల్లి మాజీ సర్పంచ్ శ్వీరమల్ల శ్రీశైలం , ఆయన ధర్మపత్ని రమాదేవి తమ కుమార్తె లాస్య, కుమారుడు నిషిత్ పేర్లపై ఈ విరాళాన్ని దేవస్థానానికి సమర్పించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం కావాలి - శ్రీశైలం ఈ సందర్భంగా వీరమల్ల శ్రీశైలం మాట్లాడుతూ, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించబడాలని ఆకాంక్షించారు. శివాలయ దేవస్థానం చేపట్టిన అన్నప్రసాద కార్యక్రమానికి తన వంతు సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ దేవాలయ అభివృద్ధికి, ధార్మిక కార్యక్రమాలకు సహకరించాలని పిలుపునిచ్చారు. శివుని ఆశీస్సులతో మండల ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. దేవస్థాన కమిటీ అభినందనలు దేవస్థాన కార్యవర్గం వీరమల్ల కుటుంబ దాతృత్వాన్ని అభినందిస్తూ, శివుని అనుగ్రహం వారికి ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించింది. విరాళం అందించిన కుటుంబానికి దేవస్థాన కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి

**కొండమల్లేపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:**

కార్మిక హక్కులు హరించే నూతన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కొండమల్లేపల్లి మండల కేంద్రంలో 10 కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం మహాధర్నాను సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ నాలుగు లేబర్ కోడలుగా మార్చడానికి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని ప్రయత్నిస్తుందని అన్నారు.కార్మికులు త్యాగాలతో సాధించుకున్న29 చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని,వాటి వ్యతిరేకంగా పోరాటాలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి మాట్లాడుతూ దేశంలో అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న 45కోట్లమంది కార్మికులకు సామాజిక భద్రత,ఈఎస్ఐ,పిఎఫ్ గ్రాడ్యుటి ఇతర ప్రయోజనాలు ఏవి కల్పించకపోగా, కార్మికులు కుటుంబాలు చితికిపోయేలా కార్పోరేట్ల లాభాలు సుఖమం చేసే విధానం కేంద్రం చేస్తుందని అన్నారు.నూతన లేబర్ కోడ్‌లతో కార్మికుల సంఘాలు పెట్టుకునే హక్కు,సంఘటితమయ్యే హక్కు మీద ఉక్కు పాదం మోపారని ఫైర్ అండ్




హెయిర్ పద్ధతి తీసుకొచ్చి ఉద్యోగులను ఎప్పుడైనా తీసుకొని ఎప్పుడైనా తొలగించవచ్చని చట్టాలు తీసుకొచ్చారని తెలిపారు.కార్మికుల కనీస వేతనాలు చట్టాలు అమలు చేయడం లేదని,వారికి ఉద్యోగ భద్రత,పని భద్రత కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమకొండ వెంకటరెడ్డి,పట్టణ కార్యదర్శి సోమలా నాయక్,ఆర్టీసీ మోహినుద్దీన్ ఏఐటియుసి జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోని మల్లయ్య, తాపీసంఘం అధ్యక్షులు ముదిగొండ లక్ష్మయ్య,హరి, రాంబాబు కృష్ణయ్య, శాంతాబాయి, శోభారాణి, రామావత్ బాలు,సోమ్లా,నాను నాయక్,శంకర్,చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడిగేలోపే అమలు - 24 గంటల్లో ప్రమాద ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

**మర్రిగూడ, ఫిబ్రవరి 12: ప్రభాతవా**



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామ సమీపంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడంతో సర్పంచ్ లపంగి నరసింహ తక్షణమే స్పందించి చర్యలు చేపటారు. ప్రజా దర్బార్‌లో గ్రామస్థులు సమస్యను వివరించగా, ప్రమాదకర మలుపు వద్ద హెచ్చరిక బోర్డు లేకపోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన సర్పంచ్ సంబంధిత అధికారులతో సమన్వయం చేసి కేవలం 24 గంటల్లోనే ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. ప్రజల ప్రాణ భద్రతే తన ప్రాధాన్యత అని పేర్కొన్న ఆయన, గ్రామంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన మరిన్ని భద్రతా చర్యలు కూడా చేపడతామని తెలిపారు. తక్షణ స్పందనతో సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాముల యాదయ్య, వార్డు మెంబర్ పగిల్ల యాదమ్మ శంకర్, యాదసి నరసింహ, పాముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు

## పొదుపు పథకాలపై అవగాహన

చింతపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:

భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పొదుపు పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి తపాలా అధికారులతో కలిసి ఇంటింటికి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామీణ తపాలా జీవితబీమా,సుకన్య సమృద్ధి యోజన,పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాలు వంటి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు.ముఖ్యంగా చిన్న మొత్తంలో పెట్టుబడితో భవిష్యత్‌లో మంచి లాభాలు పొందవచ్చని,బాలికల భవిష్యత్తు కోసం సుకన్య సమృద్ధి యోజన ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు.సర్పంచ్ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వినియోగించుకొని ఆర్థిక భద్రత సాధించాలని కోరారు.గ్రామ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం




కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తపాలాశాఖ అధికారులు,గ్రామ సెక్రటరీ,వార్డ్ మెంబెర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కట్టంగూర్‌లో సార్వత్రిక సక్సెస్

**కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త,**

మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక,ఉపాధి హామీ కూలీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన కార్మిక బిల్లులను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు కట్టంగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ అనంతరం నిరసన సభ నిర్వహిం చారు. సిఐటియూ మండల కన్వీనర్ చెరుకు జానకి అధ్యక్షతన జరిగిన ఈ సభలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన జిల్లా ఉపాధ్యక్షులు సిఐటియు జిల్లా నాయకులు లకపాక రాజు హాజరై మాట్లాడుతూ ఎర్రజెండా నీడలో ఈ రోజు మనమందరం కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసమే పనిచేస్తున్నామని, ఈ దేశాన్ని నిర్మించినది కార్మికుల శ్రమయేనని తెలిపారు. పొలాల్లో, ఫ్యాక్టరీల్లో, కార్యాలయాల్లో కార్మికుడి చెమటే దేశ సంపద కానీ నేడు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కుల మీద నేరుగా దాడి చేస్తున్నాయని తెలిపారు. ఈ చట్టాల వల్ల 8 గంటల పని హక్కు బలహీన మవు తోందని, ఉద్యోగ భద్రతను తొలగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య, తెలంగాణ ఆశా వర్కర్స్




యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, వివో ఏ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి సులోచన, రైతు సంఘం మండల అధ్యక్షులు కామ్రేడ్ మురారి మోహన్, రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెంజర్ల కృష్ణ, గద్దపాటి ఇస్తారి, వోట్యూరు మల్లేష్, ఏరు చంద్రయ్య, చిత్రం కృష్ణయ్య, రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అక్బర్ సలీం,వెంకటయ్య, జాల ఆంజనేయులు, పలస యాదయ్య,మురమురామాలి నాయకులు వెంకన్న, శీను, ధనలక్ష్మి, భూపతి రేణుక, ముసుకు రవీందర్ పాల్గొన్నారు.

# మృతునికి నివాళులు, కుటుంబానికి ఆర్థిక సహాయం

**నార్కెట్ పల్లి ప్రాపభాతవార్త ఫిబ్రవరి 12**



నార్కెట్పల్లి పట్టణానికి చెందిన పొడిగా శేఖర్ ఇటీవలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మంగళవారం ఆయన పెద్దకర్మ సందర్భంగా శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని స్థానిక నాయకులు కార్యక్రమానికి హాజరై ఆయన చిత్ర పటానికి నివాళులర్పించి ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల నరసింహ మాధవి దంపతులు శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,20వేల రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. చిన్న వయసులోని శేఖర్ ఇటువంటి ప్రమాదానికి గురికావడం అత్యంత బాధాకరమని ఆయన కుటుంబా నికి ఎల్లవేళలా అందుబాటులో సహాయంగా ఉంటామని ఈ సందర్భంగా వారు ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో మంద గోపాల్, బోడ శంకర్, మంద వేణు, మంద రవి,బోడ సందీప్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా స్వామివారి సేవలో

## ఆలయానికి దారి సుగమం చేసిన భక్తులు



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** నిస్వార్థంగా పరమశివుని సేవ చేస్తూ ఆలయ అభివృద్ధికి ఇంతగానో దోహదపడుతున్నారు ఆ భక్తులు.స్వామివారి కృపతో అందరూ సంతోషంగా ఉండాలనే భావన తప్ప మరే స్వార్థం లేకుండా స్వామివారి ఆలయ అభివృద్ధికి దోహదపడుతున్నారు. నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామంలో స్వయంభు వుగా వెలిసినటువంటి శ్రీ శంభు లింగేశ్వర స్వామి వారి దేవస్థానం గుట్టపైన మూడు గుండ్ల మధ్యలో ఉన్నది. భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా విలసిల్లుతున్నటువంటి ఈ క్షేత్రానికి వెళ్లడానికి నడక మార్గం సరిగా లేదు. మహాశివరాత్రి సమీపిస్తున్న నేపథ్యంలో దేవస్థానానికి వెళ్లే మార్గం సరిగా లేనందున భక్తులు ఇబ్బంది పడకూడదని దాతలు ముందుకు వచ్చి జెసిబి లతో రాళ్ల రప్పలను తొలగించి ట్రాక్టర్లతో మట్టి పోయించి ఆలయాన్ని చేరుకునే దారిని సరి చేశారు. మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన భక్తులు దాసరి శివరాజు శివరాణి దంపతులు జెసిబి,గుండ్లపల్లి బాల నరసింహా సుజాత దంపతులు, నడింపల్లి లింగయ్య యాదవ్ పద్మా దంపతులు ట్రాక్టర్లను ఏర్పాటుచేసి దగ్గరుండి స్వయంగా పర్యవేక్షిస్తూ దేవస్థానానికి వెళ్లే మార్గాన్ని సుగమం చేయించారు. ఈ మొత్తానికి ఆయిన ఖర్చులు ఒక్క రూపాయి కూడా ఆశించకుండా నిస్వార్థంగా స్వామివారి సేవ చేసి ఆలయ అభివృద్ధికి తోడ్పడినందుకుగాని వారికి శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు దేవస్థానం కమిటీ సభ్యులు మరియు అర్చకులు.గతంలో కూడా ఆలయానికి అవసరమున్న ప్రతిసారి మేమున్నామంటూ వారు ముందుకు వచ్చి స్వామివారి సేవలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆలయాల అభివృద్ధికి తోడ్పడేవారికి పరమేశ్వరుని కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉంటాయని వీరిని ఆదర్శంగా తీసుకుని ఆలయ అభివృద్ధికి దాతలు మరింతగా ముందుకు రావాలని వారు కోరుకున్నారు.

# గ్రామ మహిళ సమాఖ్య భవనాలు మంజూరు

## ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు

**కట్టంగూర్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త,**



మండలంలోని 12 గ్రామ పంచాయితి లలో నూతన మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు మండల అభివృద్ధి అధికారి పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు తెలిపారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యా లయంలో విలేకరులతో మాట్లాడారు.12 గ్రామాలలో భవన నిర్మాణాల కొరకు స్థలాన్ని గుర్తించామని ఒక్కో భవన నిర్మాణానికి రూ.10 లక్షల చొప్పున రూ.1 కోటి 20 లక్షల ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. మండలంలోని బొల్లేపల్లి, చెరువు అన్నారం, దుగినేల్లి, ఈదులూర్, గార్లభాయి గూడెం, ఇస్మాయిల్ పల్లి, కలిమెర, కురుమర్తి , మల్లారం, ముత్యాలమ్మ గూడెం, పరడ, పిట్టంపల్లి గ్రామాలలో భవనాల కొరకు స్థల సేకరణ పూర్తయిందని త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన గ్రామాలలో స్థల సేకరణ పూర్తయ్యాక రెండో విడత లో నిధులు మంజూరవుతాయని వివరించారు. సమావేశంలో మండల పంచాయితీ అధికారి కె. స్వరూపరాణి, ఏపిఓ కె.రామ్మోహన్, ఏపిఎం డి. రాములు తదితరులు ఉన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**చిట్యాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**




కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. చిట్యాల లో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో గురువారం నాడు బారీ ర్యాలీలో మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని కోరారు. కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎండగట్టాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అరూరి శ్రీను, డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, అంగన్వాడీ టీచర్ల యూనియన్ నాయకురాలు దాడి అరుణ, ఫైళ్ళ పద్మ, మిల్లు డ్రైవర్ల సంఘం నాయకులు ఏళ్ల మారయ్య, తిరుపతి, మున్సిపల్ వర్కర్స్ నాయకులు పాల లక్ష్మయ్య, జనపాల జ్యోతి, మేడి శోభ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు వడ్డేపల్లి శంకర్, సుక్క నర్సింహా, గ్రామ పంచాయతీ వర్కర్ నాయకులు మంకాల బాలమ్మ,సిరిపంగి యాదయ్య సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,నెలికంటి నర్సింహా, కల్లూరి కుమార స్వామి, పంది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరమశివుని ఆశీస్సులు అందరికీ ఉండాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 12**



లాయకరాకుడైన పరమేశ్వరుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని నిత్యం శివుడిని ప్రార్థిస్తానని అన్నారు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్న శివరాత్రి పర్వదిన మహోత్స వాలకు సంబంధించిన కరపత్రికను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అంతకుముందు ఆలయ కార్యనిర్వాహనాధికారి సల్వాది మోహన్ బాబు, ఆలయ అర్చకులు, గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఆలయ సిబ్బంది సిబ్బంది ఆయనకు స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు గట్టులో శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు ఎటువంతు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. మహాశివరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మాజీ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన సొసైటీ చైర్మన్ కాశన్న

**డిండి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త,**



అచ్చంపేట మండలం చంద్రసాగర్ వద్ద మత్స్య బీజ క్షేత్రం పరిశీలిం చడానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ని గురువారం డిండి మత్స్య సొసైటీ చైర్మన్ మేకల కాశన్న మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ను కూడా మర్యాద పూర్వకంగా కలిశారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**కాంగ్రెస్ పార్టీకి భారీ షాకు....**

**200 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక**

**ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా**

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





**పెద్ద అడిశర్ల పల్లి,12 పిబ్రవరి ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం పీఏ పల్లి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షులు విష్ణు తోపాటు వార్డు సభ్యులు 200 మంది, అంగడిపేట, పోతిరెడ్డిపల్లి, అంగడిపేట తండాకు గ్రామాలకు చెందిన 200 మంది కుటుంబాలకు మండల అధ్యక్షులు వెలుగురి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఆయన తెలిపారు.అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు.మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు అని ఆయన అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు. కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అంద్జజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రం లోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూ వివాధాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. దేవరకొండ నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు కేతావత్ బిల్యా నాయక్,నేనావత్ కిషన్ నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాయన బోయిన శ్రీను, రాజేందర్ రెడ్డి, మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహా,మద సుధాకర్ గౌడ్,తోటకురి పరమేశ్, రామావత్ శీను, దేపావాత్ నరేందర్,బొడ్డుపల్లి మహేందర్, గోలి గిరి,ఎర్ర యాదగిరి,వంగాల కృష్ణా రెడ్డి,నిమ్మల విష్ణువర్ధన్ రెడ్డి, రమావత్ దామోదర్,తదితరులు అన్నారు.

# మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త ఫిబ్రవరి 12** .గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం లోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని , నాగార్జున సాగర్ రోడ్ లో శ్రీ రామా నంద తీర్థ ఇన్స్టిట్యూట్ సమీపంలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల లో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, నల్గొండ ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు, మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో మిర్యాలగూడ, నందికొండ, హాలియా మున్సిపాలిటీల ఓట్ల లెక్కింపు , నల్గొండ సమీపంలో ఉన్న నిడమనూరు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడుతున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా ప్రతి వార్డుకు ఒక కౌంటింగ్ టేబుల్ ఉండేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్లో బ్యారి కేడింగ్ ఇతర అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ,ఓట్ల లెక్కింపు నిర్వహించే సిబ్బందికి శిక్షణను పూర్తి చేయడం జరిగిందని ,ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ అసిస్టెంట్, ఇద్దరు సూపర్వైజర్లు ఉంటారని,ఆర్ ఓ లు ఉంటారని,ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లెక్కించిన తర్వాత,రెగ్యులర్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ఎక్కువ వార్డులు ఉన్నచోట పోలింగ్ కేంద్రాలను బట్టి రౌండ్స్ లెక్కించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపు కేంద్రంలోకి మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదని, ఓట్ల లెక్కింపును ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు




# సార్వత్రిక సమ్మెలో ఎల్ఐసి ఉద్యోగులు

**పలు సంఘాల నేతల సంఘీభావం**



**నల్లగొండ, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త,** భారతదేశవ్యాప్తంగా జరిగిన కార్మికుల సమ్మెలో భాగంగా గురువారం నాడు నల్లగొండ జిల్లా జిల్లా కేంద్రంలోని ఎస్ఐసి బ్రాంచ్ 1,2 కార్యాలయాల వద్ద ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐసిఈయు) ఆధ్వర్యంలో ఉద్యోగులు విధులను బహిష్కరించి ఒకరోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా బ్రాంచ్ లలో జరిగిన కార్యక్రమం లో సిఐటియు రాష్ట్ర నాయకులు నలపరాజు సైదులు, ఐసిఈయు సికింద్రాబాద్ బేస్ యూనిట్ బ్రాంచ్ సెక్రటరీ కామ్రేడ్ గడ్డం నవీన్ దాస్ లు సమ్మెకు మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చినటు వంటి పిలుపును ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బలపరుస్తూ సమ్మెలో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రజల ఆశలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులు అనుమతిం చినటువంటి చట్టాన్ని రద్దు చేయాలని, యల్.ఐ.సి.లో క్లాస్ 3, క్లాస్ 4క్లాస్ నియామకాలను తక్షణమే చేపట్టాలని, ఎల్ఐసిలో 01.04.2010 తర్వాత చేరినటు వంటి ఉద్యోగులందరికి కూడా నూతన పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నారని, దానిని రద్దుచేసి 1995 గ్యారెంటీ పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 1996 నోటిఫికేషన్ ద్వారా ఎల్ఐసి లో చేరిన ఉద్యోగులందరికీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ఎంఎస్ 57 అనుసరించి వారందరికీ 1995 గ్యారెంటీ పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఏఐఐఈఏకు గుర్తింపుని ఇవ్వాలని, యల్.ఐ.సి. యాజమాన్యం యూనియన్లతో క్రమబద్ధంగా చర్చలు జరపాలన్నారు. బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించాలన్న కేంద్ర ప్రభుత్వ ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఐడిబిఐ బ్యాంకును ప్రైవేట్ పరం చేయాలని చూడడాన్ని తీవ్రంగా ఖండించారు. ఎల్ఐసి ని బలహీన పరచాలని చూస్తున్న అన్ని విషయాలను వ్యతిరేకిస్తూ ఈ బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని వివరించారు. సమ్మెకు యల్ఐసి ఏజెంట్ల సంఘం, ఏఒఐ, లియాఫీ, క్లాస్ 1,2 ఆఫీసర్స్ హర్షవర్ధన్, గురుమూర్తి, వెంకటేశ్వర్లు మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా బ్రాంచ్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కొప్పు వెంకన్న, ఏ.కరుణాకర్ రావు, ఐతగోని లక్ష్మీనారాయణ, రమేష్, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ మల్లేశం, సహాయ కార్యదర్శులు వింజమూరి వెంకటేశం, లెల్లెల శ్రీనివాసులు, కోశాధికారి జిన్నా శ్రీనివాస్ రెడ్డి, ఐసిఈయు నాయకులు ఎరుకల యాదగిరి, క్రాంతికుమార్, ఏ.యాదగిరి, కర్నాటి సత్యనారాయణ, పల్లపు లింగయ్య, యస్.సందీప్, యస్.యాదగిరి, డి.అంజయ్య, ఎం రామకృష్ణ, కే.వెంకటేశం, ఎల్.రామ కృష్ణ, బి.సుధాకర్, గొంగిడి లక్ష్మయ్య, అఫ్సర్ ఖాన్, పరాంకుశం గోపికృష్ణ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓఐ బ్రాంచ్ 1 అధ్యక్ష, కార్యదర్శులు దారం వెంకన్న, సుంకి దేవేందర్, లియాఫీ నాయకులు ఈదులకంటి యాదయ్య, రావుల వీరయ్య, ఏజెంట్ల నాయకులు ధనుంజయరావు, శివశంకర్, బోగరి వెంకన్న, అంకూరి పృథ్వీరాజ్ లతో పాటు విశ్రాంత ఉద్యోగులు వేముల కృష్ణయ్య, పోలే లింగయ్య, స్వామి, ఏజెంట్ల సమాఖ్య ఏఓఐ డివిజన్ అధ్యక్షులు నలవరాజు సైదులు, దారం వెంకన్న, సంగెం వెంకటేశ్వర్లు, ఎన్. మహేశ్వరి, సుంకి దేవేందర్, సైదులు గౌడ్, బోగరి వెంకన్న తదితరులు సంఘీభావం ప్రకటించారు.

# దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్న మోడీ

రామన్నపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త




భవిష్యత్తును అమెరికా,ఆదాని, అంబానీకి తాకట్టు పెడుతూ కార్మిక,కర్షకుల భవితవ్యాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలను కార్మిక లోకమంతా ఎండగట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిచే ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా గురువారం చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా రామన్నపేట మండల కేంద్రంలో సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమ్మె విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అనేక రంగాల కార్మికులు సమ్మెలో పాల్గొని అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు గడుస్తున్న తరుణంలో కార్పొరేట్లకు విదేశీ పెట్టుబడులకు తివాచీలు పరుస్తూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఎండ్లకేండ్లుగా స్కీమ్ వర్కర్లు వెట్టిచాకిరి చేస్తున్నా ఎటూ కానీ జీతాలతో కాలం వెళ్లదీస్తున్నారని గుర్తు చేశారు. ఎప్స్టిన్ ఫైల్ బహిర్గతం అవుతుందనే భయంతో మోడీ అమెరికాతో రహస్య వాణిజ్య ఒప్పందం పెట్టుకున్నాడని, ఈ ఒప్పందంతో దేశీయ వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని అన్నారు. పోరాడి సాధించుకున్న లేబర్ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు గా మార్చి కార్మికుల శ్రమను దోచుకుంటుందని విమర్శించారు. ఉపాధిహామీ చట్టాన్ని తుంగలో తొక్కి విబిజీరామ్ జీ పేరుతో కొత్త నాటకం ఆడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము, ఐలు జిల్లా కార్యదర్శి మామిడి వెంకట్ రెడ్డి, ఎం.పీ .ఆర్డీ జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, వ్యా.కా.స జిల్లా నాయకులు బలుగూరి అంజయ్య, అంగన్వాడి వర్కర్స్ మండల అధ్యక్షురాలు గురుకు లలిత, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కందుల హనుమంతు, రైతు సంఘం మండల కార్యదర్శి బోయిని ఆనంద్, కే.జీ.కే.ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు, సిఐటియు నాయకులు గాదె కృష్ణ,గాదె ఎల్లయ్య, మునికుంట్ల లెనిన్, బుడ్డా ప్రసాద్, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు శానగొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, మెట్టు శ్రవణ్ కుమార్, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, మొటె అంజయ్య, చిట్టిమల్ల శేఖర్, మేడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతంప్రదర్శన రాస్తారోకో

బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి స్కీం, విద్యుత్తు సవరణ బిల్లు, విత్తన చట్టాలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను పురస్కరించుకొని సిఐటియు నాయకులు ఉదయం నుండి కొండమడుగు, బీబీనగర్ పారిశ్రామిక ప్రాంతాల్లో పరిశ్రమలను బంద్ చేయించి డాగ్ బంగ్లా నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు అటు నుండి పోచంపల్లి రోడ్డు వరకు ప్రదర్శన నిర్వహించి చౌరస్తాలో అరగంట పాటు రాస్తారోకో నిర్వహించారు. భారీగా వాహనాలు నిలిచిపోయాయి ట్రాఫిక్ క్లియర్ కావడానికి చాలా సమయం పట్టింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని యాజమాన్యాలకు, కార్పొరేట్ శక్తులకు యదేచ్ఛగా శ్రమ దోపిడీ చేసుకునేందుకు వీలుగా లేబర్ కోడ్స్ రూపొందించారని మండిపడ్డారు. స్వాతంత్రంకు పూర్వం నుండి మన పూర్వీకులు ఎన్నో త్యాగాలు చేసి సాధించిన 29 కార్మిక చట్టాలను పార్లమెంటులో మెజారిటీ ఉందన్న పేరుతో రద్దుచేసి 4 లేబర్ కోడ్స్ గా రూపొందించారని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే రోజుకు 8 గంటల స్థానంలో 12 గంటలు పని చేయాలని, కార్మికులు సంఘటితమై సంఘాన్ని పెట్టుకునే హక్కును గాని, తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేసే హక్కును గాని లేకుండా చేస్తున్నదని అన్నారు. నూటికి 90 శాతం మంది కార్మికులకు భవిష్యత్తులో ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కాబోవని అన్నారు. అందుకు రానున్న కాలంలో కార్మిక వర్గం మరిన్ని




పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొట్ట యాదమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ ఉమర్, సిహెచ్ శ్రీనివాస్, మాజీ జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బాలబోయిన జంగయ్య, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాంపల్లి భాస్కర్, మంద యాదగిరి, స్టెర్లింగ్ స్టోనెక్స్ నాయకులు వలుగుల మునీశ్వర్ రెడ్డి, బాలరాజు, అంజయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎస్కే షాహెద, శారద ధనలక్ష్మి, పద్మ, ఆశ యూనియన్ నాయకులు ఉడుత భవాని, గుర్రం బాలమణి, రాజ్యలక్ష్మి, సిహెచ్ అనిత, ఫీల్డ్ అసిస్టెంట్స్ నాయకులు బింగి నరసింహ, నాశబోయిన నరసింహ, లత, సునీత, మిషన్ భగీరథ నాయకులు జంగయ్య, కరుణాకర్, మధ్యాహ్న భోజనం నాయకులు వసంత, పద్మ లతో పాటు పాశం బాలయ్య, సిలివేరు రమేష్, మార్కండేయ, తాళ్ల అనూష, పావని, సరస్వతి, లావణ్య, సుజాత, రామారావు, లోక్నాస్ పవన్, బండారు భగత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకునే లేబర్ కో ర్డులను రద్దు చేయాలి

వలిగొండ ఫిబ్రవరి 12 ప్రభాత వార్త

:పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ కార్మికుల శ్రమను దోచుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై సిఐటియు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ మూడోసారి అధికారం కొచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికులు స్వాతంత్రం ముందు తీసుకొచ్చుకున్న 29కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ ల ను 2019లో తీసుకురావడం జరిగింది. ఈ కోడ్ల అమలకై గత ఆరు సంవత్సరాలుగా సిఐటియు దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఐక్యపరిచి సమ్మెలు పోరాటాలు నిర్వహించడం వల్ల అమలు చేయడం ఆపింది. కరోనా సమయంలో దొంగ చాటున వాటిని అమలు చేస్తూ ఇప్పుడు ముందు తీసుకురావడం జరిగింది. ఈ కోడ్లు అమలు అయితే మన దేశంలోని 40 కోట్ల కార్మికుల గొంతు కోసే విధంగా ఉంటుందని, వారి హక్కులను హరించడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.1886 సంవత్సరంలో అమెరికా చికాగో నగరంలో కార్మికులు రోజుకు 12 గంటలు పని చేయమని, ఎనిమిది గంటల పని విధానం కావాలని ఎంతోమంది పోరాటం నిర్వహించి తమ ప్రాణాలను త్యాగం చేసి సాధించుకున్న చట్టాన్ని రద్దు చేయడం జరిగిందిని అన్నారు. భవననిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొండే నరసింహ, హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జన్ని జంగయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు కందడి సత్తిరెడ్డి, చేరిక శ్రీశైలం రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొడె సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండే కిష్టయ్య, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు ఇందిర, రాజమని, ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా నాయకులు నానాచర్ల రమేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సింగారం వెంకటేశం,అరూర్ నరసింహ, మల్ల బీరప్ప,చేగురి నగేష్, శంకర్, అమాలి సంఘం నాయకులు వేగు నరసింహ, మైసొల్ల యాదగిరి,ఇంజమూరి ప్రభాకర్,బుంగమూట్ల యాదగిరి, జ్ఞానబోయిన వెంకటయ్య, బర్రె లక్ష్మయ్య, ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు మల్లేశం, లింగస్వామి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు ఉక్కుర్తి రాములు, తాళ్ల సత్తయ్య,స్వామి, పెంటయ్య,సురేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం నాయకులు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి వార్త

## కార్మిక, కర్షిక వర్గంపై కేంద్ర ప్రభుత్వ దాడిని తిప్పి కొట్టండి

భూదాన్ పోచంపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:



మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్ లను, వి.బి జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్ సవరణ బిల్లును, విత్తన చట్టాన్ని వెంటనే విరమించుకోవాలని, రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా డిమాండ్ చేశారఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు అధ్యక్షత వహించగా కార్యక్రమానికి కొండమడుగు నర్సింహ పాల్గొని మాట్లాడుతూ..... 1992 నుంచి సరళీకరణ, ప్రైవేటీకరణ, నూతన ఆర్థిక విధానాలు అమలైతున్నప్పటి నుండి అన్ని వర్గాలపైన రోజు రోజుకు భారాలు పెరుగుకుంటూ వచ్చాయని అన్నారు. గత పది సంవత్సరాల మోడీ పాలనలో సంస్కరణలు వేగవంతంగా అమలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అన్ని వర్గాలపై భారాలు మోపుతూ ప్రజల బతుకులను చిందర బందరు చేశారని విమర్శించారు. కార్పొరేట్ల ఒత్తిడితో కార్మిక వర్గానికి ప్రాథమిక హక్కులు లేకుండా చేసే 4 లేబర్ కోడ్స్‌ను కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిందని అన్నారురైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ప్రసాదం విష్ణు, సిఐటియు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి, రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ బాబు, ఉపేందర్, అంగన్వాడీ సభ్యులు జంగమ్మ, వసంత, శ్రీ సాయి మెటల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరసింహ, మున్సిపల్ సిబ్బంది ముత్తమ్మ, మధ్యాహ్న భోజనం సభ్యులు భూలక్ష్మి, లక్ష్మి, సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, మండల నాయకులు కోట అశోక్, కోట రమేష్, కోట భూపాల్ రెడ్డి, సలీం, రుక్మిణి, వెంకటమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

మోత్కూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త;



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూర్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరాస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం అనుసరిస్తున్న నిరంకుశ పాలనను, ఫాసిస్ట్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోగా, కొత్త విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ వ్యవసాయ కార్మికుల పని హక్కును కాలరాస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తూ ఉద్యోగుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో మహిళలు, దళితులపై దాడులు పెరుగుతున్నాయని, తక్షణమే ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండు వెంకటనర్సు, రాచకొండ రాములమ్మ, మెంట ఎల్లయ్య, ఎస్.కె శ్రీను, కూరెళ్ళ నరసింహ తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం

**మాడుగులపల్లి, ఫిబ్రవరి 12ప్రభాతవార్త**

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన,నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,సీపీఎం నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు దేశవ్యాప్త భందుకు ఇచ్చిన పిలుపు మేరకు, మండల కేంద్రంలో జాతీయ రహదారిపై నిరసన తెలుపుతూ, నాలుగు నల్ల చట్టాల స్థానంలో ఉన్న 29 చట్టాలను కొనసాగించాలని, దేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన నుండి, పేదలకు, మధ్య తరగతి ప్రజలకు, కార్మికులకు భద్రత లేకుండా పోయిందని, కేవలం కార్పొరేట్ శక్తులకు,మల్టీ లెవల్ కాంపెనీలకే కొమ్ము కాస్తుందని,కార్పొరేట్ శక్తుల వద్ద దాగివున్న,నల్ల దనాన్ని వెలికి తీయకుండా వారికి కొమ్ముకాస్తూ, మత రాజకీయాలు చేస్తూ, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుందని,నాలుగు నల్ల చట్టాలపై కేంద్రం వెనక్కి తగ్గని పక్షం లో, దేశ వ్యాప్తంగా సమ్మెలను ఇంకా వుధృతం చేస్తామని, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బొంగరాల యల్లయ్య, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్, మండల జీపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొండేటి నర్సింహా, తదితరులున్నారు.



# దొంగలదోపు సేవ-వసంతోత్సవంతో బ్రహ్మోత్సవ ముగింపు వేడుకలు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త):**

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం దొంగలదోపు సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్వామివారి దుష్టశిక్షణ, లోకకల్యాణం కొరకు కోలాటం, దప్పునృత్యాలతో అంగరంగ వైభవంగా భారీ జనసందోహంలో పరువేట మహోత్సవం జరిగింది.గురువారం ఉదయం జరిగిన వసంతోత్సవంలో భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయగా, భక్తులంతా పాల్గొనడంతో వేడుకలకు మరింత చారిత్రక శోభ పెరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ధర్మకర్తలు శ్రీధర్ రెడ్డి, జె. సోమయ్య, అర్చకులు రాంబాబు, ఆనంద్‌తో పాటు భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 4 నల్ల చట్టాలను రద్దు చేయాలి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12. ప్రభాతవార్త:.**

కార్మికుల హక్కులకు భంగం కలిగించే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదిత నాలుగు నల్ల చట్టాల( లేబర్ కోడ్ )ల ను వెంటనే రద్దు చేయాలని ఎస్ పి ఎస్ మెడికల్ !! హెల్త్ వర్కర్స్ రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య అన్నారు. నల్ల చట్టాలను రద్దు చేయాలంటూ గురువారం చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగు నెలల కార్మిక చట్టాల వల్ల కార్మిక హక్కులకు భంగం కలగడంతో పాటు ఉద్యోగ భద్రత దెబ్బతినే విధంగా, కనీస వేతనం అందక పని గంటలు పెరిగి కార్మికులకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. కార్పొరేట్ శక్తులకు ఊతమిచ్చే విధంగా ఉన్న నాలుగు నెలల చట్టాలను రద్దు చేయకుంటే కార్మిక సంఘాల్లో ఐక్య ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వలదాసు శ్రవణ్, హస్పిటల్ అధ్యక్షుడు శ్రీనివాసు, వి. సైదులు, కుద్దూస్, నాగరాజు, పద్మ, శాంతమ్మ తదితరులున్నారు



## నేడే మున్సిపల్ కౌంటింగ్... పకడ్బందీ ఏర్పాట్లు

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 (శుక్రవారం) పకడ్బందీ ఏర్పాట్ల నడుమ కౌంటింగ్ జరగనుందని సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో ఈనెల 11 (బుధవారం) జరిగిన ఎన్నికల పోలింగ్ 77.44 శాతం నమోదయింది. మొత్తం ఓటర్లు 93,020 కాగా 72,036 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఓటు హక్కువినియోగించుకున్న వారిలో 34,881 మంది పురుషులు, 37,150 మంది మహిళలు ఇతరులు 5 ఉన్నారన్నారు. కౌంటింగ్ మిర్యాలగూడ మండలం అవంతిపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ గోదాములో జరుగుతుందన్నారు. 48 వార్డులకు సంబంధించి 49 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. 48 వార్డులకు 48 టేబుల్స్ లను ఏర్పాటు చేయాల్సి ఉండగా 6 వార్డు ఇందిరమ్మ కాలనీలో 2500 పైగా ఓట్లు ఉండడంతో అదనపుగా ఒక టేబుల్ ను ఏర్పాటు చేశామన్నారు. రెండు కౌంటింగ్ హాళ్లను ఏర్పాటు చేశామని, ప్రతి హాల్ లో 24 వార్డులు సంబంధించిన కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క కౌంటింగ్ హాల్లో 8 మంది రిటర్నింగ్ అధికారులు, చొప్పున రెండు కౌంటింగ్ హాళ్లకు 16 మంది ఆర్ఓ లను నియామకం చేశామన్నారు. కౌంటింగ్ హాల్లోని ప్రతి టేబుల్ కు ఒక సూపర్వైజర్, ఇద్దరు అసిస్టెంట్లను, చొప్పున అన్ని టేబుల్ లకు అధికార సిబ్బందిని నియమించడం జరిగిందని వివరించారు. వీరితోపాటు 78 మంది రిజర్వ్ అధికార సిబ్బంది నియమించడం జరిగిందన్నారు. కౌంటింగ్ కు హాజరవుతున్న అధికారులకు సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.



# సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మిక నాయకులు

**తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**

నరేంద్ర మోడీ తెచ్చిన 4, లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా గురువారం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ముందు నిరసన కార్యక్రమం సిపిఐ. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, సిపిఎం, ఎం సి పి ఐ యు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఎల్లంల యాదగిరి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకుడు పోలేబోయిన కిరణ్, సిపిఎం మండలం నాయకులు వనం సోమయ్య, ఎం సి పి ఐ యు నియోజకవర్గం ఇంచార్జి నలుగురి రమేష్ లు మాట్లాడుతూ కార్మిక హక్కులను ఉద్యోగ భద్రతను హరించే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు. కార్పొరేట్లకు దేశ పారిశ్రామిక రంగాన్ని కట్టబెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయని , కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చాలంటే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి అమలు చేయుటకు పూనుకున్నది. ఇప్పటికే దేశంలోని పారిశ్రామిక రంగం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేటు,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ గుప్పెట్లోకి వెళ్లిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి షేక్ షైహద్, పట్టణ కార్యదర్శి రావుల పురుషోత్తం, అంజయ్య,అంతయ్య, యానాల నాగిరెడ్డి, సోమయ్య, వెంకన్న, సోమక్క, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా,ఉపాధ్యాయులుగా చక్కని వేషధారణతో పాటు, తరగతి గదిలో వివిధ రకాల టి.ఎల్.ఎమ్ సహాయంతో చక్కని బోధన, పాఠశాల పర్యవేక్షణను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, నిజ జీవితంలో విద్యార్థులు తాము పోషించిన పాత్రలను భవిష్యత్తులో సహకారం చేసుకోవాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులుగా నవీన్ కుమార్, ముఖ్యమంత్రి గా గణేష్, విద్యాశాఖ మంత్రిగా సాయి కుమార్, జెడ్ పి చైర్మన్ గా అక్షిత శ్రీ,కలెక్టర్ గా అక్షిత, జాయింట్ కలెక్టర్ గా వైష్ణవి, జిల్లా విద్యాశాఖ అధికారిగా మనీషా, ఆర్డిఓ గా అపర్ణ, ఎం ఆర్ ఓ గా ఐశ్వర్య, ఎంఈఓ గా రేణుక వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయ బృందం వెంకటయ్య, వెంకట మహేశ్వర్, విజయ, సైదాచారి, శ్రీశైలం, జాకీర్ హుస్సేన్, శేఖర్ రెడ్డి, ప్రశాంతి, రాము, పిడి బాల్తి వెంకటరత్నంలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

# పోలింగ్ ఏజెంట్ల పై దాడి కేసులో పది మంది రిమాండ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల ఓటింగ్ ముగిసిన అనంతరం ఈ నెల 11న 29వ వార్డు పోలింగ్ ఏజెంట్ల పై దాడి చేసి గాయపర్చిన కేసులో గురువారం టూ టౌన్ పోలీసులు పదిమంది నిందితులను అరెస్ట్ చేశారు. టూ టౌన్ సీఐ సోమనర్సయ్య తెలిపిన వివరాల ప్రకారం..... 29వ వార్డు లో పోలింగ్ ముగిసిన అనంతరం వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ కే జావీద్ అతని అనుచరులు కలిసి బీఆర్ ఎస్, సీపీఎం పోలింగ్ ఏజెంట్లు గా ఉన్న మస్తాన్, జమీర్ లను తీవ్రంగా కొట్టి గాయపర్చారు. అనంతరం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ పరామర్శించేందుకు రాగా వారిపై జావీద్ అతని అనుచరులు మరోసారి దౌర్జన్యం చేశారు. పోలింగ్ ఏజెంట్ల ను కొట్టి గాయపర్చిన కేసుతో పాటు ఆసుపత్రి వద్ద కర్రలు రాళ్లతో దాడి ఘటన పై మరో కేసు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. రెండు కేసుల్లో జావీద్, కలీం సహా మొత్తం పది మంది పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు సీఐ సోమనర్సయ్య పేర్కొన్నారు.

## మహిళను వేధించిన కేసులో వ్యక్తికి 6 నెలల జైలు శిక్షతో పాటు 2వేలు జరిమానా

**తుంగతుర్తి. ఫిబ్రవరి12ప్రభాతవార్త**

వేధించిన కేసులో ఒక వ్యక్తికి 6 నెలల జైలు శిక్షతో పాటు రూ.2 వేల రూపాయల జరిమానా విధిస్తూ తుంగతుర్తి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి ఎండి గౌస్ పాషా గురువారం తీర్పునిచ్చారు. వివరాలలోకి వెళితే మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి చెందిన ఓ మహిళను 2017 లో అదే గ్రామానికి చెందిన దయ్యాల లింగయ్య వెంటపడి అడ్డగించి వేధించి తన కోరిక తీర్చమని చెయ్యి పట్టి లాగగా సదర్ మహిళా కేకలు వేయడంతో అతను అక్కడి నుంచి పారిపోయాడని తుంగతుర్తి పోలీస్ స్టేషన్ లో నాడు కేసు పెట్టింది. అప్పటి ఎస్సై యాదేందర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి చార్జి సీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎండి గౌస్ పాషా వాదనలు విన్న అనంతరం ముద్దాయి కి 6 నెలలు జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించారు.

# నాలుగు లేబర్ కోడ్‌లతో బానిసలుగా కార్మికులు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వం 29 లేబర్ కోడ్ లను రద్దుపరిచి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొని రావడం పట్ల కార్మికులు బానిసలుగా మారుతున్నారని సిఐటియు మండల కార్యదర్శి నీలా రామ్మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు, ఆయన గురువారం నేరేడుచర్లలో అఖిల భారత కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా సిఐటియు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిననిరసన ర్యాలీ లో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకమైన నాలుగులేబర్ కోడ్స్ ను ప్రవేశపెట్టిందని ఇది రాజ్యాంగా పరంగా ఉన్న చట్టాలను రద్దు చేస్తున్నారని, వెంటనే నూతన చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీ లకు దేశ సంపదను దోచిపెడుతుందని ప్రభుత్వ రంగాన్ని దివాలా తీయించి బడా పెట్టుబడిదారులకు రైల్వేలు, బొగ్గు గనులు, సిఐసి బ్యాంకింగ్, సింగరేణి సంస్థల్లో ప్రవేట్ వ్యక్తులకు హక్కులు కల్పిస్తుందని వెంటనే వాటన్నిటిని రద్దుపరిచి ప్రభుత్వరంగాన్ని కాపాడాలన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి కార్మికులకు విద్యార్థులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జి రాం జీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని మార్పులను రద్దుపరిచి గతంలోని మహాత్మా




గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు పరచాలని ఉపాధి హామీ పని దినాలను సంవత్సరానికి 200 కు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కొదమగుండ్ల నగేష్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్కే సత్తార్, రవీందర్, నరేష్, శివ, కోటయ్య, హాజరత్ అలీ, శ్రీను, సైదులు, కార్యంగుల సత్యం, నాగయ్య,వెంకన్న జంపాల శ్రీను, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య, ఆశా, హమలిలకు దుస్తుల పంపిణీ

## మనవరాలి పుట్టినరోజున దుస్తుల పంపిణీ రావులపల్లి



**నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కార్మికులకు, అట్టుడుగు బలహీన వర్గాలకు పేదలకు చేయూత నిచ్చే ప్రముఖ వ్యాపార వేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు పారిశుద్ధ సిబ్బందికి ఆశ వర్కర్లకు హమాలీలకు దుస్తులు పంపిణీ చేసి మరొకసారి దాతృత్వాన్ని ప్రదర్శించారు, రావులపల్లి అరుణ దంపతుల పుత్రిక గాయత్రీ సంతోష్ ల చిన్న కూతురు విహాన్షి ప్రథమ పుట్టినరోజు వేడుకలను నిరుపేదల నడుమ గురువారం స్థానిక కోదండ రామాలయంలో ఆశా వర్కర్లు మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, హమాలీ కార్మికుల సమక్షంలో మనవరాలితో కేక్ కట్ చేయించి జరుపుకున్నారు. అనంతరం సుమారు 100మందికి దుస్తులు పంపిణీ చేశారు.ఆశా కార్మికురాలు తులసి కుమారుడు బిటెక్ చదివే అఖిల్ తోపాటు మరో ఆశా కార్మికురాలు సహోదరి కాళంగి శశికళ ఎమ్మెస్సీ చదువుతుండగా ఇరువురికి ఒక్కొక్కరికి రూ 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఎం జె రెడ్డి స్టోన్ క్రషర్స్ సూర్యాపేట మేనేజింగ్ పార్ట్నర్ జనార్దన్ రెడ్డి కోదండ రామాలయ గోశాలకు గోమాతను బహుకరించారు. రావులపల్లి ప్రసాద్ గతంలో నేరేడుచర్ల మున్సిపాలిటీకి 20 లక్షల విలువచేసే వైకుంఠ రథం, ఫ్రీజర్ బాక్స్ కూడా విరాళంగా అందించారు. గతంలో పారిశుద్ధ సిబ్బందికి మున్సిపల్ సిబ్బందిని సన్మానించి దుస్తులను పంపిణీ చేశారు, కార్యక్రమానికి లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి అధ్యక్షత వహించగా మాజీ ఎంపీపీ భూక్యా గోపాల్, కోదండ రామాలయ చైర్మన్ కొణతం సత్య నారాయణరెడ్డి, ఆలయ ధర్మకర్త రాచకొండ నాగ మాధవ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లం శెట్లరమేష్ బాబు,ఆలయ కమిటీ సభ్యులు పులిజాల రమణారావు , ఉప్పల కృపాకర్, తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు

**పాలకవీడు, ఫిబ్రవరి,12, ప్రభాతవార్త**



పాలకవీడు మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా , దేశవ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు రోడ్డెక్కారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నిరసనలు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం తాపీ మేస్త్రీల, మహిళా కార్మికులు, ఇతర అనుబంధ సంఘాలు ప్రధాన కూడలిలో బైఠాయించడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. సిఐటియు జిల్లా నాయకులు అనంత ప్రకాష్, నెహ్రూ లు మాట్లాడుతూ, కేంద్రం తీసుకొచ్చిన దుర్మార్గపు చర్యలు ఉపాధి హామీ పథకం పేరు మార్చడం, రాష్ట్రాలపై 40 శాతం ఆర్థిక భారం మోపటం, 20 రకాల కార్మిక హక్కుల చట్టాలను కుదించి, నాలుగు కోడులు గా మార్చడం, కార్మికుల కనీస వేతనాన్ని 26 వేలకు పెంచాలనీ, దేశాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న కార్మిక వర్గానికి ఎలాంటి భద్రత లేకుండా చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, రషీద్, నాగరాజు, వెంకన్న, బాలు, మహిళా కన్వీనర్ రూతమ్మ, పార్వతి, ఐ ఎన్ టి యు సి సంఘం మీసాల బాలయ్య, సిపిఎం నాయకులు మట్టేష్, దిద్దుకుంట్ల పురుషోత్తం రెడ్డి, రమేష్, యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల జోలికొస్తే ప్రభుత్వాలు కూలిపోవడం ఖాయం

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** కార్మికుల జోలికొస్తే ప్రభుత్వా లు కూలిపోవడం ఖాయమని ఐక్య కార్మిక సంఘాల నాయకు లు అన్నారు. గురువారం నియోజకవర్గ కేంద్రం హుజూర్ నగర్ పట్ట ణంలో జాతీయ కార్మిక సంఘా లు ఇచ్చిన దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా ఎఐటియు సి, ఐ ఎన్ టి యు సి, ఐఎఫ్టి యు, సంఘా ల ఆధ్వర్యం లో సార్వత్రిక సమ్మె బందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్టీయూసీ నియోజక వర్గం అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య అధ్యక్షత వహించగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడశ్రీనివాస్, ఐ ఎన్ టి యు సి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యా ల అమర్ నాథ్ రెడ్డి, ఐఎఫ్టి యు జిల్లా నాయకులు నూకల చంద్రం లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధా నాలు పెరిగిపోయాయని, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను తక్షణమే మళ్లీ అమల్లోకి తీసుకురావా లని డిమాండ్ చేశారు. కొత్తగా చేసిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని విద్యుత్ సవరణ బిల్లును ఉపరించు కోవాలని రైతాంగ నల్ల చట్టాల ను తక్షణమే రద్దు చేయాలని కోరారు. అన్ని రకాల కార్మికుల కనీస హక్కులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగు లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు వేతనాన్ని అమలు చేయాలని ముక్తకంఠంతో కోరు తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఇందిరాల వెంకటేశ్వర్లు, జెట్టి ప్రసాద్ జక్కుల మల్లయ్య, బానోతు గోపి దగ్గుపాటి సత్యానందం, ఐ ఎన్ టి యు సి నాయకులు మేళ్లచెరువు ముక్కంటి,పాశం రామరాజు సలిగంటి జానయ్య తోట లక్ష్మ య్య, కందుల వెంకటేశ్వర్లు ఐఎఫ్టియు నాయకులు లక్ష్మ య్య వెంకట్ రెడ్డి, పలువురు కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు



# పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

## మున్సిపల్ కమిషనర్ నాగరాజు



**నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో జరిగిన పోలింగ్ ఓట్ల లెక్కింపు పారదర్శకంగా జరుగుతుందని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు మాస్టర్ ట్రైనర్ సుధీర్ కుమారులుతెలిపారు. గురువారం స్థానిక రాచకొండ సీతారామ నరసయ్యటౌన్ హాలులో మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు కౌంటింగ్ ఏజెంట్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో సూచనలు ఇచ్చారు ఈనెల 13న జిల్లా కేంద్రమైన సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్ అభ్యర్థులకు ఏజెంట్లకు జారీ చేసే ఎంట్రీ పాసులను స్వీకరించి ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలన్నారు. కౌంటింగ్ వెళ్లే వ్యక్తులు మున్సిపాలిటీకి చెందిన వారై ఉండాలన్నారు. నేరేడుచర్ల మున్సిపాలిటీకి చెందిన 15 వార్డులకు 15 టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ బాక్స్ లు తెరిచాక బ్యాలెట్ పేపర్ ను ఏజెంట్ నిశితంగా పరిశీలించాలన్నారు. పరిశీలించిన మేరకే ఆ ఓటు కౌంటింగ్ కు అర్హత పొందుతుందన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పై అభ్యర్థి ని సూచిస్తూ చేసిన టిక్ మార్క్ సరైన క్రమంలో ఉంటేనే ఓటు చెల్లు బాటవుతుందన్నారు.ఈసమావేశంలో రిటర్నింగ్ అధికారులు కళ్యాణ్ చక్రవర్తి, శ్రీహరి, శ్రీనివాసులు వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు కౌంటింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

# శూన్యపాడ్ మస్కూర్‌కు ఆర్థిక సహాయం

**పాలకవీడు ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



పాలకవీడు మండలంలోని శూన్య పహాడ్ గ్రామ పంచాయితీ ఏర్పడ్డ దగ్గర నుంచి గ్రామ మస్కూర్ మరియు గ్రామ పంచాయితీ సిబ్బందిగా సుమారు 40 సంవత్సరాల పాటు ఆరుగురు సర్పంచ్ లకు మిడతపల్లి సైదులు గ్రామానికి సేవలు అందించి ఇటీవల మరణించడంతో సైదులు పెద్దకర్మ కార్యక్రమానికి ఖర్చులు నిమిత్తం ప్రస్తుత గ్రామ సర్పంచ్ నీమా నాయక్ గ్రామ పంచాయితీ తరుపున పదివేల రూపాయలు, వ్యక్తిగతంగా పది వేల రూపాయలు మొత్తం మాజీ సర్పంచ్ బీక్యా ఐదువేల రూపాయలు గ్రామ కార్యదర్శి ఐదువేల రూపాయలు మొత్తం ముప్పై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు . ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి12 ప్రభాతవార్త** స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం భీష్మఏకాదశి సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనా మార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణభజనలు, గుడి సేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తర శతనా మార్చనలు, విశేషపూజలు, అర్చనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువరనశర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్

రాజపేట మండలం కొండేటిచెరువు గ్రామంలో పశుగణాభివృద్ధి,నల్గొండ పశుసంవర్ధక శాఖ రాజపేట ఆధ్వర్యంలో గురువారం పశు గర్భకోశ పరీక్ష చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సర్పంచ్ ఉప్పరి నరేష్ ఉప సర్పంచ్ చింతల కళ్యాణి లు ప్రారంభించారు .నల్గొండ జిల్లా పశుగనాభి వృద్ధి, కార్యనిర్వహణ అదికారి, డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ రైతు సోదరలందరు గర్భకోశ వ్యాధి చికిత్స శిభిరాలను వినియోగించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి మాట్లాడుతూ రైతు సోదరులందరూ పాడి పశువులకు ఈనిన తర్వాత తప్పకుండా మూడు నెలలకు కట్టించాలని చెప్పారు . పోషణలో పిండి పదార్థాలు, మాంసకృతులు,విటమిన్లు స్థూల సూక్ష్మ పోషకాలు మినరల్స్ సమతుల్యంగా ఇస్తే పాడిపశువులు సరైన సమయంలో ఏదకొచ్చి మూడు నెలలు లోపు కట్టే అవకాశం ఉంటుందన్నారు. రైతు సోదరులందరూ వందరోజుల ఉపాధి హామీ పథకంలో భాగంగా ఆవుల,గేదెల పాకలు1 లక్ష రూపాయలు, గొర్రెల మేకల పాకలు 92 వేలు మరియు కోళ్లపాకలు 2 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసుకోవాలని రైతు సోదరులకు సూచించారు ఈ చికిత్స శిబిరంలో రఘునాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ కె భాస్కర్, డాక్టర్ వెంకన్న, డాక్టర్ సునీత, డాక్టర్ చైతన్య,డాక్టర్ నవీన్ రెడ్డి గోపాలమిత్ర సూపర్ వైజర్ గోపగాని భానుప్రసాద్ గోపాల మిత్రులు సట్టు బాల కిషన్,శ్రవణ్, శ్రీశైలం, మహేష్,పశు వైద్య సిబ్బంది సిద్దులు, రవి,బర్మావరుణ్,అజయ్‌ఫార్మా కాంపెనీప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సామూహిక ప్రతిజ్ఞ

రాజాపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవా



జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి అచ్చోత్స వాల సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పుష్ట నివారణ పై అవగాహన కార్యక్రమాలు లో భాగంగా గురువారం రాజపేట గురుకులంలో విద్యార్థులచే సామూహిక ప్రతిజ్ఞ జరిపించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెచ్ ఇ ఓ బి కు నాయక్ కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహనపై మాట్లాడారు ,ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్ ఏఎన్ఎం అనిత ఆశా కార్యకర్తలు లక్ష్మీప్రసన్న పాఠశాల వహిస్తుంది హెల్త్ సూపర్వైజర్ భాస్కర్ తదితరులున్నారు

## నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి




రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగించే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలును బేశరత్ గా ఉపసంహరించుకోవాలని, లేదంటే కార్మికుల ప్రతిఘటనను చవిచూడాల్సి వస్తుందని ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు, రాజా పేట శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రేగు శ్రీశైలం బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని బీ జే పీ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను రాజా పేట లో గురువారం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ,ఇంటి దొంగను ఈశ్వరుడు ఎరగనట్లు నరేంద్ర మోడీ ఈనాడు దేశ ప్రధానిగా ఉంటూ,దేశ ప్రజలకు,కార్మికులకు, రైతాంగానికి ద్రోహం చేస్తున్నాడని ఆరోపించారు. రైతు పండించిన పంటల నుండి మళ్ళీ పంటకు కావల్సిన విత్తనాలను ఎంచుకునే, వినియోగించుకునే హక్కును మోడీ బీ జే పీ కాలరాస్తున్నదని, విత్తనాల సరఫరాను కార్పొరేట్ కంపెనీలకు లైసెన్సు ఇచ్చిందని,దీంతో రైతుకు అవసరం లేని, అక్కరకురాని నకిలీ విత్తనాలను ఆ కంపేనీలే సరఫరా చేస్తాయని,వాడిచ్చిన విత్తనం నే వాడాలి,వాడిచ్చిన రేటూనే తీసుకోవాలి,ఇక రైతుకు స్వేచ్ఛ ఉండదని, గిట్టుబాటు ధరలు అసలే ఉండవని,విద్యుత్ సవరణ బిల్లు ను కూడా విత్తన బిల్లు లాగానే మోడీ ముందుకు తెచ్చాడని,విద్యుత్ సవరణ బిల్లు మొత్తం రాష్ట్రాల పరిధిలో నుండి ఎగిరిపోయి ,ఉత్పత్తి, సప్లయ్,రేట్లు పెంచే హక్కు,ఉచిత విద్యుత్ అనేది లేకుండా కేంద్రం తొక్కిపెడుతుందని బీ జే పీ మోడీ ప్రభుత్వం మక్కికి మక్కి ధనస్వాములకు, కార్పోరేట్ లకు అమ్ముడుపోయిందని, మోడీ బీ జే పీ విధానాలను వ్యతిరేకిస్తూ పోరాడ కుండా ప్రజలకు,రైతులకు, కార్మికులకు బ్రతుకు,భవిష్యత్ లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గ నరసింహులు, ఎర్ర గోకుల రంజిత్, మేకల ఉపేందర్, కొజ్జిగా వీరయ్య, బైకని బిక్షపతి, దయ్యాల సిద్ధులు, జూకంటి చంద్రయ్య, దయ్యాల రవి, కాలే నరసింహులు, బండి సిద్ధులు, బండి స్వామి, గవ్వల బాలయ్య, కనకయ్య, పుప్పాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాను

తుర్కపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ బానోతు బులి వీరన్న అన్నారు. గురువారం ములకలపల్లి గ్రామపంచాయతీ 8వ వార్డు బొజ్జా తండా, కీమ్యా తండా నుండి తుర్కపల్లి మండల కేంద్రానికి సబ్ స్టేషన్ వరకు ఉన్న పానాది రోడ్డుకు ఉన్న చెట్లను తొలగించి తండావాసుల సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు ,వార్డు సభ్యులు బానోతు వెంకటేష్, భానోతు భాస్కర్ ,కారోబార్ శ్రీశైలం యాదవ్, పెద్ద గొల్ల సాయి యాదవ్ ,సురేందర్ ,బాలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే హరీష్ రావు క్యాలెండర్ ఆవిష్కరణ

రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవా



మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హైదరాబాద్ లోని తన నివాసంలో హరిషన్నయు వసేన క్యాలెండర్ 20 26 గురువారం ఆవిష్క రించారు. ఈ కార్యక్ర మంలో మహమ్మద్ అక్బర్ పాషా, అస్గర్ పాషా, ఆసిఫ్ ఖాన్, సిద్ధ ముదిరాజ్ ,శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నల్ల చట్టాలను రద్దు చేయాలి...

రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవా



రాజపేట మండలం సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ధర్నా చేసి గురువారం తహసిల్దార్ కి వినతి పత్రం అందచేశారు. సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ నాలుగు లేబర్ కార్మికులకు వ్యతిరేకంగా రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆశా వర్కర్లను అంగన్వాడి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పథకంలో 2 00 పని దినాలను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, మూల పోచయ్య, దయ్యాల సిద్ధులు, దస్తగిరి, నంద మల్లేశం, జంగ అంజయ్య తదితరులు కార్మికులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వ విధానాలతో కార్మికవర్గం నడ్డి విరిగింది



. రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవా

బ్తిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను దేశంలో అమలు చేస్తూ కార్మికుల ప్రజల నడ్డి విరుస్తుందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం రాజపేట పట్టణ కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను నీరుగార్చి బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చే విధంగా నాలుగు కోడలుగా విభజన చేసి కార్మికులను వారి హక్కులను కాలరాయాలను చూస్తుందని, రైతుల పుట్టగొట్టే విత్తన చట్టాన్ని, వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, విద్యుత్ సవరణ బిల్లును తీసుకువచ్చి అనేక విధాలుగా ప్రజలను ఇబ్బంది పెట్టే విధానాలను మోడీ ప్రభుత్వం తీసుకు వస్తుందని మతోన్మాద విధానాలు దేశానికి ప్రమాదంగా మారాయని అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో కార్మిక వర్గం ప్రజలు రైతులు వ్యవసాయ కూలీలు పోరాటాల్లోకి రావాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు అంగన్వాడి నాయకులు రాపాక భాగ్యలక్ష్మి, శోభారాణి, భూలక్ష్మి, పద్మ, మాధవి, భారతి, చంద్రకళ, రజిత, కిష్టమ్మ, స్వప్న, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ఆలేరు, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :

ఆలేరు మండలం కొల్లూరు గ్రామానికి చెందిన కోటగిరి ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కాంగ్రెస్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి పారునంది భాస్కర్ సహకారంతో కుటుంబాన్ని పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు .కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమం లో కొల్లూరు సర్పంచ్ జనగాం సుధారణి శ్రీపాల్ రెడ్డి, ఆలేరు వైస్ ఎం పీ పీ గాజుల లావణ్య వెంకటేష్ యాదవ్ ,మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య , కొల్లూరు ఉప సర్పంచ్ గాజుల దశరథ , వార్డు మెంబర్ ఎం.డి. మస్తాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివరాత్రి లక్ష్మ య్య, గాజుల అంజయ్య, దార బాలస్వామి, రాములు, కోటగిరి కిష్టయ్య పాల్గొన్నారు.

## సమ్మె విజయంతం

ఆలేరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు రైతులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలేరు మండలంలో విజయవంతంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనార్దన్ మాట్లాడుతూ. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోర్టులను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే బిజెపి పతనం తప్పదని అన్నారు . ఏ ఎఫ్ టి యు ఏ ఐ టి యు సి ఎస్కేఎం ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో నిర్వహించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అద్యక్షులు మామిడాల భిక్షపతి,తెలంగాణ రైతు.కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య,ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఏ ఐ టి యు సీ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఐ ఎఫ్ టి యు, ఏ ఐ టి యు సీ, ఏ ఐ కే ఎం ఎస్,రైతు.కూలీ సంఘం ల నుండి ఇక్కిరి సహదేవ్,మామిడాల బాల మల్లేష్,కళ్లేపు చంద్రయ్య, తమ్మడి అంజయ్య, తమ్మడి రమేష్, యెలగందుల సిద్దులు,ఆర్.ఉదయ్,గొట్టిపాముల శ్రీనివాస్ రాజు, గుజ్జ పాండు,నమిలే అంజి బాబు,మాటూరు జానమ్మ, పల్లె శ్రీను,దార ఒదయ్య, గిరబోయిన స్వామి, గిరబోయిన గణేష్, కొరుటూరి శ్రీను, కుర్రి మార్కండేయ,టీ మాధవి, కొమ్మిడి గోపాల్ రెడ్డి,చింతకింది సత్యనారాయణ, కడకంచి సత్తయ్య, ధార యాదగిరి, ఇరుగదిండ్ల వెంకటేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి, కల్లెపు నర్సింహులు పాల్గొన్నారు.

## గుర్రం నరసింహులు సాయం

రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవా

రాజాపేట లోని కూతడి.. (ఎరుకల) నర్సింహులు కుటుంబానికి గురువారం బియ్యం అందజేసిన ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నర్సింహులు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు సట్టు రవీందర్. పిండుకూర మహేష్.గొల్లన ప్రశాంత్. ఐరన్ నవీన్. కొత్త ఉమేష్ . కోయ బాల్రాజ్. గొల్లెన ప్రవీణ్ .పిండికుర భాను .సందుల మహేందర్. అక్రమ్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# స్త్రీశక్తి మహిళా సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్

**తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామంలో శ్రీ శక్తి మహిళా భవనానికి స్థానిక సర్పంచ్ బోయపల్లి కృష్ణయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు ,మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి ,భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, వారి సహకారంతో తాటిపాల గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు ఇప్పటికే మన గ్రామంలో మంత్రి సహకారంతో అన్ని రోడ్లు సిసి చేయించామని మిగిలిన రోడ్లను త్వరలోనే పూర్తి చేసుకుందామని ఆయన చెప్పారు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను మహిళా సంఘాలు వినియోగించుకొని అన్నారు సంఘాలు అభివృద్ధి చెందాలని కో రారు. మహిళలు తమ సంఘాల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రభుత్వం తాటిపాముల గ్రామానికి సంఘ బంధం 1 సంఘ బంధం 2 భవనాలు మంజూరు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోనాసి ఎల్లమ్మ



సోమయ్య, పంచాయతి రాజ్ ఏ ఈ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, సంఘ బంధం అధ్యక్షురాలు తాటిపాముల కవిత కార్యదర్శి కోల జ్యోతి కోశాధికారి అంజమ్మ, నాయకురాళ్ళు ఎస్.కె. రజియా, గ్రామ పెద్దలు పాలబిందెల లక్ష్మయ్య, పి.యాదగిరి, ఎర్ర యాదగిరి, సుదర్శన్, కిష్టయ్య, వివోఏ మల్లేష్, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు మహిళా సంఘం నాయకురాళ్ళు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాల కోసం అధికారులు

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)**

:ఎస్ఎస్సి 2026లో మండలంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ ప్రణాళికపై తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీఓ ఝాన్సీ, ఎంఇఓ బాలునాయక్ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం జరిగింది. ఈ ఏడాది మండలంలో మొత్తం 286 ఎస్ఎస్సి విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు జడ్పీ హెచ్ఎస అర్వపల్లి, జడ్పీహెచ్ఎస్ జాజిరెడ్డిగూడెం పాఠశాలలు కేంద్రాలుగా నిర్ధారించారు. మార్చి 14, 2026 నుంచి ప్రారంభమయ్యే పరీక్షల దృష్ట్యా భద్రతా చర్యలు, సదుపాయాలు, మార్గదర్శకాల అమలుపై అధికారులు సూచనలు జారీ చేశారు.సమావేశంలో పరీక్షా కేంద్రాల్లో శాంతి భద్రత, విద్యార్థుల రాకపోకలు, పారదర్శకత, సమన్వయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం



లేకుండా విజయవంతంగా పూర్తయ్యేందుకు అన్ని శాఖలు చురుకుగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు బండారి శేఖర్, శ్రీదేవి, చారి, పురుషోత్తం, నర్సయ్య, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం తీసుకొచ్చిన 4 కార్మిక చట్టాలను రద్దు చేయాలి

**తుంగతుర్తి, ఫిబ్రవరి 12.(ప్రభాత వార్త)**

ప్రభుత్వం తెచ్చిన కొత్త కార్మిక చట్టాలు, భారత్అమెరికా వాణిజ్య ఒప్పందాన్ని వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు వామపక్షాల ఆధ్వర్యంలో తుంగతుర్తి మండల కేంద్రంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు పాల్గొని అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు వామపక్ష నాయకులు మాట్లాడుతూ... కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కార్మికుల పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ 4 లేబర్ కోడ్ లను మార్చటాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి వారికి తగిన ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు, ఏ ఐ టి యు



సీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, సిఐటియు జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ ఏఐటిసి జిల్లా ఉపాధ్యక్షులు బొంకూరు శ్యాంసుందర్, ఏఐటిసి నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య బొంకురి ఎల్లయ్య, మనోజ్,అంగన్వాడీ టీచర్స్ జిల్లా అధ్యక్షురాలు ధనలక్ష్మి ్మ, సుమిత్రా దేవి, స్వరూప, వివిధ కార్మిక సంఘాల నాయకులు అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు

## యాసంగి పంటకు ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలలి

**తుంగతుర్తి. ఫిబ్రవరి 12.(ప్రభాత వార్త)**

పంటకు ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అసత్యపు వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చి రెండున్నర ఏండ్లు అవుతున్న ఏఒక్క వాగ్దానాన్ని కూడా అమలు చేయకుండా మోసపూరిత పాలన చేస్తుందని అన్నారు. కెసిఆర్ పాలనలో వరి నాట్ల ముందు రైతు బంధు డబ్బులు వేస్తె రేవంత్ పాలనలో ఓట్ల ముందు వేసే పరిస్థితి నుంచి రద్దుచేసె పరిస్థితి దాపురించింది అని అన్నారు. గత బకాయి ల తో పాటు ఈ యాసంగి పంటకు ఇవ్వాల్సిన రైతు భరోసా డబ్బులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. రైతాంగసమస్య ల పరిష్కారం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివాస్,సర్పంచ్ లు. తప్పెట్ల యల్లయ్య, మాతంగి వెంకటమ్మ కరుణాకర్,మాజీ ఎంపీటీసీ లు గాజుల యాదగిరి,అంగోతు నరేష్,మండల నాయకులు,మల్యాలా రాములు,గుడిపాటి వీరయ్య,కడారి దాసు, మట్టిపెల్లి వెంకట్,గోపగాని రమేష్,లీ యాకూబ్,గ్రామ శాఖ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ మల్లెపాక రాములు,జటంగి రవి, పాండవుల మహేష్, సింహాద్రి, కరుణాకర్,భాస్కర్, రమేష్,వెంకన్న,ఉప్పుల నాగమల్లు, కొండగడుపుల నాగయ్య,సోమేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.






## కౌంటింగ్ పై అభ్యర్థులకు అవగాహన సదస్సు

**తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**




ఈనెల 11న జరిగిన తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్ కు సంబంధించి పోటీచేసిన అభ్యర్థులకు మరియు ప్రజా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు కౌంటింగ్ పై అభ్యర్థులకు అవగాహన కల్పించారు ఓట్లు లెక్కించేటప్పుడు తగు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు వివరించారు ఈ కార్యక్రమంలో వందల తాసిల్దార్ బి హరిప్రసాద్ జిల్లా ఎన్నికల సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రావు మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ వెంకన్నకు పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో ఘన సన్మానం

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త )**



:రామన్నగూడెం గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం 3వ వార్షిక ఉత్సవాల్లో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పొట్టెపాక సైదులు, వనం భాస్కర్, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, తవిటి సైదులు, శారద నాగరాజు, ముధావత్ తనేష్, స్రవంతి, అలాగే ముదిరాజ్ సంఘం సభ్యులు మర్రి అంజయ్య, తూటిపెల్లి ఎల్లయ్య, తవిటి వెంకన్న, పూల సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అడివేంల స్వయం సహాయక సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త)**

: మండలంలోని అడివేంల గ్రామంలో సమభావన సంఘాల నూతన భవన నిర్మాణానికి తహసీల్దార్ బాషపాక శ్రీకాంత్, సర్పంచ్ కలకోట్ల శైలేందర్ శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈ కుమారస్వామి, ఉపసర్పంచ్ వజ్జె చిన్న రవి, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి ్మ, వార్డు సభ్యులు వజ్జె రవి, మేడబోయిన నాగార్జున, బొర్ర వెంకన్న, నాగరాజు, తాడూరు రేణుక, బీఆర్ఎస్ నాయకులు చిర్రబోయిన వెంకన్న, వజ్జె నాగరాజు, మేడబోయిన విప్లవ్, నిమ్మనగోటి శ్రీరాములు, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు తిమ్మిడి ప్రవీణ్, శతకోటి కిరణ్, బోయపల్లి సైదులు, రవి, పిట్టల సైదులు, జాని, ఏపీఎం ఉపేందర్, ఎఫ్ఏ గంగ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెల్లో జోష్

**కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళనలు**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12 (ప్రభాత వార్త):**

బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్, వి.బి.జీ.రాంజీ పథకం, నూతన విత్తన చట్టం, విద్యుత్ చట్టాలను ఉపసంహరించుకోవాలని, ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మెల్లో తిరుమలగిరి, నాగారం, డి.కొత్తపల్లి, జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి కేంద్రాల్లో సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసి, ఏఐకేఎంఎస్, ఐఎఫ్‌టీయూ, సీపీఐ, సీపీఎం, సిటూ, ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో విస్తృతంగా నిరసనలు నిర్వహించారు. నాగారం, డి.కొత్తపల్లి కేంద్రాల్లో మాట్లాడిన అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య, ప్రభుత్వ రైతు-కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు అప్పగించే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, ప్రజలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో యానాల సుధాకర్ రెడ్డి, దోమలపల్లి సంధ్య గోవర్ధన్, చింతల చెరువు నాగరాజు, సంపేట కృష్ణమూర్తి, పోలేబోయిన పెద్ద లింగయ్య, ధర్మాజీ, దిగోజు వీరాచారి, పల్లెర్ల సోమయ్య, గాడుదుల శ్రీను, పడిశాల సంజవ్, వప్పు అమృత, పడిశాల సోమయ్య, భూషబోయిన రమేష్, రింగు శేఖర్, కడారి సైదులు, అఖిరెడ్డి సైదులు, మర్రిపల్లి సోమయ్య, ఏర్పుల మల్లేష్, వేముల గణేష్, నాతి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల ప్రారంభం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట సమీపంలోని పర్వతవర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు స్వస్తివాచనంతో ఘనంగా ప్రారంభమైన సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం.ఆస్తి వాచనంతో శివాలయంలో ఆరంభమైన మహాశివరాత్రి ఉత్సవాలుయాదాద్రి భువనగిరి బ్యూరోస్వస్తి వాచనంతో పర్వతవర్ధిని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సాంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం అనుబంధ ఆలయంగా ఉన్న ఈ దేవాలయంలో ఈ నెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు శివరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఉత్సవాల ప్రారంభ కార్యక్రమాల్లో భాగంగా గురువారం స్వామి అమ్మవార్లకు గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విక్వరణం తదితర వైదిక కార్యక్రమాలను ఆలయ



అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం దేవతా ఆహ్వానం, భేరి పూజ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగనున్నాయని తెలిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో భవాని శంకర్, డీఈఓ దౌర్పాల భాస్కర శర్మ, నటరాజు, సీతారామాచార్యులు, సత్యనారాయణ శర్మ సిద్ధాంతి, నరసింహమూర్తి పురోహితులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల గౌరవంపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు ఉందా

**డా. రేఖ బోయలపల్లి**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 12(ప్రభాత వార్త)**



:పోలీసుల గౌరవం పేరుతో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు పూర్తిగా ద్వంద్వ వైఖరి అని తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయ లపల్లి వ్యాఖ్యానించారు. గతంలో తమ పాలనలో జరిగిన ఘటనలు గుర్తుకు రాకుండా ఇప్పుడు నైతికతపై ఉపన్యాసాలు ఇవ్వడం హాస్యాస్పదమని ఆమె తెలిపారు .2023లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు అదే బీఆర్ఎస్ నేతలు పోలీసు వ్యవస్థను సమర్థించారని, ఇప్పుడు చట్టబద్ధ నోటీసులు జారీ చేసినా అవమానమని చెప్పడం ఎలా సహజమని రేఖ ప్రశ్నించారు. అలాగే తమ పాలనలో వెలుగులోకి వచ్చిన ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు ప్రస్తుతం దర్యాప్తులో ఉన్నాయని గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయా ంలో అధికారుల వరుస బదిలీలు, ప్రతిపక్షాలపై కేసులు, నిరసనల అణిచి వేత వంటి సంఘటనలు జరిగినప్పుడు పోలీసు గౌరవం గురించి ఎవరు మాట్లాడలేదని ఆమె విమర్శించారు. రేవంత్ రెడ్డి పై ఐపిసి 504 కింద కేసు పెట్టినప్పుడు అది చట్టపరమైన చర్యగా చెప్పిన వారు, ఇప్పుడు చట్టపరమైన ప్రక్రియలపై ప్రశ్నలు లేవనెత్తడం బాధ్యతారాహిత్యమని రేఖ వ్యాఖ్యానించారు."చట్టం ముందు అందరూ సమానమే. దర్యాప్తును రాజకీయ రంగులో చూపడం తగదు" అని డా. రేఖ బోయలపల్లి స్పష్టం చేశారు.

## యాదగిరీశుడి ఆశీస్సులతో 'యుఫోరియా' మరిన్ని అద్భుతాలు

**దర్శకుడు గుణశేఖర్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆశీస్సులతో తమ లేటెస్ట్ మూవీ 'యుఫోరియా' మరింత పెద్ద ఎత్తున విజయాలు సాధిస్తుందని ప్రముఖ సినీ దర్శకుడు గుణశేఖర్ అన్నారు. గురువారం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గుణశేఖర్ మాట్లాడుతూ యాదగిరిగుట్ట ఆలయాన్ని అత్యద్భుతంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. స్వామివారు మహా మహిమాన్వితమైన శక్తి గల దేవుడని, ఆయన దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తాను తరచూ యాదగిరిగుట్టకు వస్తుంటానని, స్వామి వారి ఆశీస్సులతో తమ సినిమాలు విజయాలు సాధిస్తున్నాయని తెలిపారు. భవిష్యత్తులో యాదగిరిగుట్ట స్వామివారిపై మంచి కథతో సినిమా తీసే ఆలోచన ఉందని వెల్లడించారు. 'యుఫోరియా' చిత్రం పేరెంటింగ్



నేపథ్యంలో వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందించామని, నేటి సమాజ పరిస్థితులను ప్రతిబింబిస్తూ భావోద్వేగాలతో తెరకెక్కించామని తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని చెప్పారు. ఈ చిత్రాన్ని తప్పనిసరిగా థియేటర్లలోనే చూడాలని, ఓటీటీ కోసం ఎదురుచూడవద్దని ఆయన ప్రేక్షకులను కోరారు. థియేటర్‌లో చూస్తేనే సినిమాలోని అసలు కంటెంట్, భావోద్వేగాలు స్పష్టంగా అనుభూతి అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా యుఫోరియా మూవీ హీరో విగ్నేష్ గవిరెడ్డి, లూరా ఫిలిమ్స్ సభ్యులు, షార్ట్ ఫిలిం దర్శకుడు శ్రేయస్ మరియు చిత్ర యూనిట్ సభ్యులు ఆయన వెంట ఉన్నారు.

## మున్సిపల్ ఎలక్షన్లలో గెలిచిన అభ్యర్థులు సంయమనం పాటించాలి

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



:మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ అక్షాంశ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గెలిచిన అభ్యర్థులు హంగు,ఆర్భాటాలు, సంబరాలు చేసుకోవడానికి పర్మిషన్ లేదని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాజకీయ నాయకులు సమయమనం పాటించి అధికారులకు సహకరించాలని సూచించారు.

## మహిళలు వ్యాపార రంగంలో రాణించాలి

**మోత్కూరు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



: గ్రామాల్లోని మహిళలు కేవలం పొదుపు సంఘాలకే పరిమితం కాకుండా, వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఏపీడీ జంగారెడ్డి అన్నారు. గురువారం మోత్కూరు మండల పరిషత్ కార్యాలయంలో స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మహిళలు ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపారాలను మరింత విస్తరించుకోవాలని, కొత్తగా యూనిట్లు ఏర్పాటు చేసుకునే వారికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యాపార అభివృద్ధి కోసం సంఘాల్లో తీర్మానాలు చేయించి, బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన రుణ సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. మహిళా సాధికారతకు ఆర్థిక తోడ్పాటు ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం ఉమాపతి జీవనోపాధుల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివరామకృష్ణ, ఎస్బీఐ మేనేజర్ కిరణ్, కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్, ఏపీఎంలు కేపీ రాజు, పకీరయ్య, నరసింహ, వెంకటేశ్వర్లు, కళావతి, జిల్లా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు రేణుక, పల్లవి, స్వాప్ అధ్యక్షులు శైలజ, అడ్డగూడూర్ అధ్యక్షులు లక్ష్మి, మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు మండలాల సీసీలు, వీఓఏలు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి

**మోత్కూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



: ఆర్థికంగా ఎదగాలంటే పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలని, లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ అన్నారు. గురువారం పాటిమట్ల గ్రామంలో ఆర్థిక అక్షరాస్యతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ బ్యాంకు ఖాతాలకు సంబంధించిన కేవైసీ వివరాలను అప్డేట్ చేసుకోవాలని, ఆదాయం వచ్చిన వెంటనే కొంత మొత్తాన్ని పొదుపు చేయాలని అన్నారు. . ఈ సందర్భంగా బ్యాంకు ఖాతా లేకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఖాతా తెరవడం ద్వారా రుణాలు, బీమా వంటి సాధారణ భద్రత పథకాల ప్రయోజనాలు లభిస్తాయని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ భద్రత పథకాల్లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేశ్వర్లు, అడిషనల్ డిఆర్డిఓ జంగారెడ్డి, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్, మోత్కూరు అడ్డగూడూరు ఏపీఎంలు ఫకీరయ్య, కళావతి, కౌన్సిలర్లు యుగంధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కార్మికుల సమ్మె పిలుపు

**ఆత్మకూర్ యం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో కార్మికుల సమ్మె పిలుపుమేరకు గురువారం నాడు గాంధీ విగ్రహం నుండి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పైల గణపతి రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కార్మికుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌరవాధ్యక్షుడు నోముల స్వామి అధ్యక్షుడు జ్ఞానేశ్వర్ కార్యదర్శి సహాయ కార్యదర్శి మందుల మహిపాల్ కోశాధికారి లక్ష్మి నరసింహ రమేష్ లలిత ఉప్పలయ్య వేముల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు, గురువారం నేరేడుచర్ల లో సార్వత్రిక సమ్మెలో పాల్గొని మాట్లాడుతూఎన్నో సంవత్సరాల పోరాటాల ద్వారా కార్మికుల సంక్షేమం కోసం సాదించుకున్న చట్టాలను బలహీన పరుస్తూ కార్మికుల హక్కులు ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా ఈ లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని విమర్శించారు, పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదని ఎనిమిది గంటల పని చేయాలని నిబంధన ఉన్నప్పటికీ 10 నుంచి 12 గంటలు పని చేయించుకుంటూ కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వ యొక్క ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై జరుగుతున్న ఈ సమ్మెకు ప్రతి ఒక్కరు మద్దతు నివ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శికొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ సిపిఐ నాయకులు బత్తిని శ్రీనివాస్ ఆటో యూనియన్ నాయకులు కామ్లెకార్ శ్రీనివాస్ చిరు వ్యాపారుల సంఘం నాయకులు కాపర్తి యాదగిరి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతమళ్ళ సైదులు భవన నిర్మాణ కార్మికులు షేక్ బాజీ మేస్త్రి కార్మికుల సత్యం మెలుసు రమేష్ ఎస్ కే నజీర్ వనమళ్ళ సైదులు పాల్గొన్నారు

## మర్రిగూడలో దారుణం..

## వృద్ధురాలిపై యువకుడి లైంగిక దాడి

### ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఘటన
### మద్యం మత్తులో దాడి చేసిన యువకుడు
### గ్రామస్తుల సమాచారంతో పోలీసుల అరెస్ట్
### బాధితురాలికి వైద్య పరీక్షలు
### మండల వ్యాప్తంగా ఆగ్రహం
### నిందితుడిపై కఠిన చర్యలకు డిమాండ్
### పూర్తిస్థాయి విచారణకు ప్రజల విజ్ఞప్తి

**మర్రిగూడ, ఫిబ్రవరి 12: ప్రభాతవార్త** మర్రిగూడ మండల పరిధిలోని సరంపేట గ్రామంలో సభ్య సమాజం తలదించుకునే ఘటన చోటు చేసుకుంది. 70 ఏళ్ల వృద్ధురాలిపై 23 ఏళ్ల యువకుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా నివసిస్తోంది. ఆమె కుమారులు ఉపాధి నిమిత్తం హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఎదురింటి యువకుడు మద్యం మత్తులో ఇంట్లోకి వెళ్లి దాడికి పాల్పడ్డాడని సమాచారం. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మర్రిగూడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిసింది. బాధితురాలిని వైద్య పరీక్షల కోసం తరలించినట్లు సమాచారం. ఈ ఘటనపై మండల వ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నారు. ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థుల కోసం ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్‌కు చెందిన కంటి వైద్యులు డాక్టర్ నర్రా సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి, ప్రాథమిక పాఠశాలలో 10 మంది, ఉన్నత పాఠశాలలో 12 మందికి దృష్టి లోపం ఉన్నట్లు నిర్ధారించినట్లు వైద్యులు తెలిపారు. వారికి కంటి అద్దాలు వాడాలని సూచించారు. దృష్టిలోపం ఉన్న విద్యార్థులకు వారం రోజుల్లోగా ఉచితంగానే కంటి అద్దాలను అందజేస్తామని తెలిపారు. అదేవిధంగా ముగ్గురు విద్యార్థులను కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్‌కు రావాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వట్టిమర్తి గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను, చిట్యాల వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ నర్రా వినోదమోహన్ రెడ్డి, పాఠశాల హెచ్‌ఎంలు ఎన్. యాదయ్య, జానకి ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, నీరజ, చంద్రయ్య, నరసింహా, అనిస్ ఫాతీమా సుల్తానా, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన ప్రముఖ శైవ క్షేత్రం సోమప్ప







### ఈనెల 13 నుండి 15 వరకు మహాశివరాత్రి మహోత్సవాలు అన్ని ఏర్పాట్లను పూర్తిచేసిన ఉత్సవ కమిటీ

**నేరేడుచర్ల ఫిబ్రవరి 12 ప్రభాత వార్త** కాకతీయుల, రెడ్డి రాజులచే పూజలు అందుకున్న నేరేడుచర్ల మండలంలోని సోమప్ప దేవాలయం మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబయింది, ఈ నెల 13 నుండి 15 వరకు మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు, ఉత్సవాలలో భక్తులకు కావలసిన వసతుల కల్పన కోసం ఇటీవలనే నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సురగి సైదులు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు, ఉత్సవ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయానికి ప్రహరీ గోడకు ,ద్వారాలకు మంటపానికి, రంగులు వేయడం, ఆలయ పరిసర ప్రాంతం మొత్తం పరిశుభ్రం చేయడం, వాహన దారులకు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు, సమీపంలో ఉన్న మూసి నదిలో భక్తులు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు, భక్తులు ఎండ వేడిమికి తట్టుకోవడానికి ఆలయ పరిసర ప్రాంతం మొత్తం షామియానాలు ఏర్పాట్లు చేస్తున్నారు, వేద పండితులు సాగి నరసింహ మూర్తి, స్వయంపాకుల దుర్గాప్రసాద్ శర్మ, ఇరువంటి శ్రీపాదశర్మ, ఇరువంటి నరేంద్ర శర్మ, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసా శాస్త్రీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మేనేజర్ కొంకపాక మృత్యుంజయ శాస్త్రి ల ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి 15 వరకు ప్రతిరోజు ఉదయం సుప్రభాతము, రుద్రాభిషేకము, ధ్వజారోహణ,



రుద్ర హోమము, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకము, మహా లింగార్చన, నవగ్రహ హోమము, మహా నైవేద్యము, నీరాజన్న మంత్రపుష్పము తదితర పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు, సోమప్ప చరిత్ర....... సోమప్ప దేవాలయంలో ఉన్న ఈ స్వామికి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు కూడా ఉంది, పూర్వీకుల కథనం ప్రకారం బృగుడు అంటే శుక్రాచార్యుడు మూడు లోకాలలో ఋషులు సమావేశమై బ్రహ్మ ,విష్ణువు, శివుడు లలో ఎవరు గొప్ప అని చర్చించుకుని ఋషులు అందరూ కలిసి నిర్ణయించే అధికారం శుక్రాచార్యుడికి అప్పగించారు శుక్రాచార్యుడు బ్రహ్మ శంకరుడిని పరీక్షించడానికి వెళ్లగా ఆయనను గమనించలేదు దీంతో ఆగ్రహించిన శుక్రాచార్యుడు బ్రహ్మను పూజలకు నోచుకోదని, శంకరుని శివలింగంగా పూజలు జరుపు కుంటారని శపించారు, విష్ణువు దగ్గరికి వెళ్లగా విష్ణువు శుక్రాచార్యుని గమనించినప్పటికీ గమనించినట్లు నటించగా లక్ష్మీదేవి ఆయన వక్షస్థల మీదుగా ఉండగా శుక్రాచార్యుడు ఆయనను వక్షస్థలం మీద తన్నినట్లు పురాణాలు చెబుతున్నాయి, అప్పుడు విష్ణువు శుక్రాచార్యుల వద్దకు వచ్చిన తనను తాకిన పాదాలు ఎంత నొప్పి పుట్టాయోనని ఆయన పాదాలు వత్తుతూ శుక్రాచార్యుడి పాదానికి ఉన్న మూడవ కన్నును వత్తగా శుక్రాచార్యుడి లో ఉన్న అహం తొలిగిపోయి తాను శపించి చేసిన తప్పులను గమనించి జపమాలతో లోక సంచారం చేస్తుండగా జపమాల జారి నేల మీద పడింది, ఈ జపమాలను ఆకర్షించిన భూమిని అత్యంత పవిత్ర స్థలంగా భావించి తనకు ఇష్టదైవమైన శివుడిని లింగ రూపంలో ప్రతిష్టింప చేశాడని అందుకే ఈ స్వామికి భృగుమాలిక సోమేశ్వరుడు అనే పేరు వచ్చిందని చెబుతారు, ఈ దేవాలయానికి మరో ప్రత్యేకత కూడా ఉంది శివుని ఆరాధన రూపమైన లింగాలు ఈ ఆలయంలో మూడు ఉన్నాయి, అవి గర్భగుడికి ఎదురుగా ఉన్నాయి, ఆరుబయట ఒక లింగం ఉంది, భృగు మహర్షి ఇక్కడ శివరూపాన్ని ప్రతిష్టించడం కోసం కాశీ నుండి పవిత్ర లింగాన్ని తెప్పించాలని అక్కడికి మనుషులను పంపాడు, ప్రతిష్ట సమయానికి కాశీ నుండి రావలసిన శివలింగం అందకపోవడంతో ముహూర్తకాలం దాటడం ఇష్టం లేని మహర్షి వంటకాలలో బ్రాహ్మణ సంతర్పణం కోసం వినియోగించిన గోధుమపిండిని లింగ రూపంలో గర్భగుడిలో ప్రతిష్టించడం వల్ల ఈ శివలింగం తెల్లగా ఉందని చెబుతారు ఇంతలో కాశీ నుండి లింగం రావడంతో గర్భగుడికి ఎదురుగా ప్రతిష్టించారని గతంలో ఈ ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు సుమారు 40 రోజులపాటు జరిగేవని స్థానికులు చెబుతున్నారు, ఈ ఆలయానికి నూతనంగా తారు రోడ్డు సౌకర్యం ఏర్పడినందున ఈ సంవత్సరం ఇంకా అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉంది,

## కార్మిక కుటుంబాలకు న్యాయం చేయ్యాలి

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**


మండల కేంద్రమైన మేళ్ళచెరువులో గురువారం సి.ఐ.టి.యు. వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సార్వత్రికసమ్మె నిరసనలు, ర్యాలీలు, రాస్ట్రారోకో అనంతరం జరిగిన సభలో సి.ఐ.టి.యు. జిల్లా సహాయ కార్యదర్శి వట్టేపు సైదులు మాట్లాడుతూ కార్మిక కుటుంబాలకు న్యాయం చేయ్యాలని డిమాండ్ చేసారు. అంగన్వాడీల, ఆశాల, గ్రామపంచాయితీల, సిమెంట్ కార్మికుల, హమాలీ కార్మికుల ఇంకా వివిధ వృత్తులలో ఉన్న, అనేక వృత్తులలో ఉన్న కార్మికులకు పలు సమస్యలతో అనేక ఇబ్బందులకు గురియ గుచున్నారని వీరికి సత్వరమే న్యాయం చెయ్యాలని ప్రభుత్వాలను కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకవిధానాలను అవలంభిస్తున్నదని లేబర్ కోడ్ను తీసుకవచ్చి కార్మికులను అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేస్తున్నదని కేంద్రప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. కనీస వేతనములు ఇవ్వాలని కనీససౌకర్యములు కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయ్యాలని కార్మిక కుటుంబాలకు మేలు చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమాలలో సి.ఐ.టి.యు. మరియు కార్మిక సంఘాల నాయకులు, పెద్దసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



## నేడే మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

### సూర్యాపేట జిల్లా కేంద్రంలో

### పట్టణ 27 వార్డుల ఓట్ల లెక్కింపు షురూ....



**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 12, ప్రభాత వార్త :** ఫిబ్రవరి 11న నిర్వహించిన హుజూర్ నగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ల ఎన్నిక ఫలితాలు శుక్ర వారం వెలువడనున్నాయి. జిల్లా కేంద్రమైన సూర్యాపేటలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లాలో జరిగిన అన్ని మున్సిపా లిటీ ఎన్నికల కౌంటింగ్ ఉదయం 8 గంటలకు ఎన్నికల అధికారు లు ప్రారంభిస్తారు. అందులో భాగంగా ఎన్నిక జరిగిన పట్టణం లోని 27 వార్డుల కౌంటింగ్ సూర్యాపేట కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల మొదటి అంతస్తులో రూమ్ నెంబర్లు 511,512,513 లలో ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆర్డిఓ వి శ్రీనివాసులు, తహసిల్దార్ బండ కవిత జిల్లా సహాయ ఎన్నికల అధికారి బి శ్రీనివాస్ లు తెలిపా రు. మధ్యాహ్నం వరకు అన్ని ఫలితాలు ప్రకటించడం జరుగు తుందని వారు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజ స్ నందలాల్ పవార్ ఆధ్వర్యం లో ఎన్నికల కౌంటింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని పరిశీలించిన నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మిర్యాలగూడ మున్సిపాలిటీకి ఈ నెల 11న ఎన్నికలు జరిగాయి. 48 వార్డులకు ఎన్నికలు జరగ్గా 20, 29వార్డుల్లో బీ ఆర్ ఎస్ కార్యకర్తలపై దాడులు జరిగి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల లెక్కింపుకు పోలీసులు పటిష్ట బందోబస్ ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ మండలం అవంతి పురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని గురువారం నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్,డీ ఎస్పీ రాజశేఖర్ రాజుతో కలిసి పరిశీలించి తగు సూచనలు చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎటువంటి ఘర్షణలు జరగకుండా ముందస్తు గా నల్గొండ నుంచి ప్రత్యేక పోలీస్ బలగాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు పట్టణంలో ఎలాంటి ర్యాలీలు ఊరేగింపులు చేపట్టవద్దని ఎస్పీ హెచ్చరించారు. మాక్ కౌంటింగ్ రిహార్సల్ మున్సిపల్ ఎన్నికల సందర్భం గా పట్టణంలో ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఓట్ల కౌంటింగ్ లో ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. గురువారం ఓటింగ్ కేంద్రాన్ని సహాయ ఎన్నికల అధికారి శ్రీనివాస్ తో కలిసి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పరిశీలించారు. కౌంటింగ్ సూపర్వైజర్లకు కౌంటింగ్ అసిస్టెంట్లకు ముందస్తుగా మాక్ కౌంటింగ్ జరిపి లెక్కింపు విధానాన్ని అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ కవర్లను వార్డు వారీగా వర్గీకరించడం, పోస్టల్ బ్యాలెట్ల వివరమైన లెక్కింపు, చెక్ మెమోల పరిశీలన, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ టేబుళ్లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు, కౌంటింగ్ షీట్లు తయారీ, సర్టిఫికేట్ ల జారీ గురించి మాస్టర్ శిక్షకులు బాలాజీ నాయక్,గుడిపాటి కోటయ్యయాదవ్ లు సిబ్బందికి అవగాహన కల్పించారు.

## ఉత్కంఠకు తెరదించే కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

**31 టేబుల్స్ ఏర్పాటు,115 మంది కౌంటింగ్ సిబ్బంది**

**నియామకంకంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**





జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు సమగ్రంగా పరిశీలించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణతో కలిసి గురువారం దివ్య బాల స్కూల్‌లో ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించారు.కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు, టేబుల్‌ల అమరికలు, సీసీటీవీ పర్యవేక్షణ, భద్రతా చర్యలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, ఇతర మౌలిక వసతులపై కలెక్టర్ విపులంగా ఆరా తీశారు. ఎన్నికల నియమావళి ప్రకారం కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియ ఎన్నికలలో అత్యంత కీలక దశ అని పేర్కొన్నారు. ప్రతి అంశంలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ, పారదర్శకత మరియు సమయపాలనతో ఓట్ల లెక్కింపు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ విభాగం పూర్తి స్థాయి భద్రత కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, నాగిరెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

**.స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత.**

.ఎన్నికల అనంతరం ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద 24 గంటల పాటు పోలీసు బందోబస్తు కొనసాగుతోంది. సీసీటీవీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ జరుగుతోంది. అభ్యర్థుల ప్రతినిధులకు కూడా స్ట్రాంగ్‌రూమ్ వెలుపల కూర్చునే ఏర్పాట్లు చేసి పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చారు.

**సిబ్బందికి శిక్షణ.**

.కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లకు ఇప్పటికే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈవీఎంల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు, ఫారమ్‌ల నింపడం వంటి అంశాల్లో స్పష్టమైన అవగాహన కల్పించారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**బీబీనగర్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



:మండలంలోని పడమటిసోమారం శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గత రెండు రోజులుగా దేవాదాయశాఖ, అభివృద్ధి కమిటీ చైర్మన్ సందిగారి బసవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం రాత్రి శ్రీ లింగ బసవేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు అర్చకులు యాలమంచి రాజశేఖర్ శర్మ, ఆలయ పూజారులు ఝర్పుల రాంసింగ్, పుణ్య సింగ్ సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. భక్తులు సంప్రదాయ పద్ధతిలో దుస్తులు ధరించి స్వామి వారి కల్యాణం నిర్వహించారు. గురువారం ఉదయం స్వామి వారి సుప్రభాత సేవా తో ప్రారంభంమై స్వామి వారి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. గిరిజన భక్తుల కోసం చిన్నారుల చేత కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామున జరగనున్న స్వామి వారి అగ్ని గుండం ప్రవేశానికి పూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నరేందర్ రెడ్డి, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేశ్, ఆల్వా గోపాల్ రెడ్డి, సుజాత, వంటల శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ బొమ్మగోని బసవయ్య, ఆలయ మాజీ చైర్మన్లు యర్రబోతు శ్రీనివాస్ రావు, ఆల్వ వీరరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణారెడ్డి, నాయకులు ఆలేటి రామ్ కొండల్, కుంభం సుభాష్ గౌడ్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, సందిగారి చందు తదితరులు పాల్గొన్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు...శ్రీ విను బసవేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు గాదె కవిత నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, పడమటి సోమారం సర్పంచ్ బద్దం అంజయ్య, ఉపసర్పంచ్ తంతరపల్లి ప్రదీప్ గౌడ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో ఉన్నారు.



## మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు ఆదేశాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**



: జిల్లాలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు నియమితులైన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో కౌంటింగ్ అత్యంత కీలక దశ అని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.రూల్-56 ప్రకారం మొదట పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేపట్టాలని, అనంతరం ఇతర బ్యాలెట్ల కౌంటింగ్ నిర్వహించాలని తెలిపారు. అలాగే యాక్ట్-212 ప్రకారం సీక్రెసీ మెయింటెనెన్స్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి బ్యాలెట్ పేపర్‌ను కౌంటింగ్ ఏజెంట్లకు చూపించి, సక్రమంగా సంబంధిత పిజియన్ సీల్ ట్రేలో వేయాలని, ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు.అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ, ప్రతి కౌంటింగ్ టేబుల్‌కు ఒక సూపర్వైజర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు నియమించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రత్యేక సూచనల మేరకు కౌంటింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని సూచించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డిపిఒ విష్ణువర్ధన్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్స్ నర్సి రెడ్డి, హరినాథ్ రెడ్డి, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక చట్టాలను రద్దు చెయ్యాలి



**బొమ్మలరామారం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

:కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చెయ్యాలని, నిరంకుశ పాలనను నిరశిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం వారం రోజున బొమ్మలరామారం మండలంలో కేంద్రలోకేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యాకల శ్రీశైలం డిమాండ్ చేశారు. కేంద్రం తెచ్చిన కొత్త చట్టాలను రద్దు చెయ్యాలని, నిరంకుశ పాలనను నిరశిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం వారం రోజున బొమ్మలరామారం మండల కేంద్రంలో గుడ్డివాయి చౌరస్తాలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.మహిళలపై రోజు రోజుకు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయని, మనువాద బ్రహ్మనీయ బావజాలంతో దళితులపై దాడులు, ప్రభుత్వ రంగం ఎప్పుడు ప్రైవేటు పరం అవుతుందో నని ప్రభుత్వఉద్యోగులు, సమస్త రంగాలలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే కార్మిక కర్షక, రైతు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కితీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి రేణుక కార్మికులు బండ కాడి పెళ్లి శ్రీలత కరుణమ్మ రేణుక సంతోష్ మంజుల సబిత సుజాత ఉమారాణి సరస్వతి లత బాలమణి ప్రమీల మంగమ్మ అంజమ్మ లక్ష్మి భవాని విజయలక్ష్మి గ్రామపంచాయతీ మండల అధ్యక్షులు శ్రీపతి బాలరాజు కొండమడుగు బాలయ్య మన్నెమ్మ సత్తయ్య మిసిని భద్రత కార్మిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సభ్యులు మల్లేష్ పాల్గొన్నారు

# లేబర్ కోడ్ బిల్లును వెంటనే రద్దు చేయాలి



తుర్కపల్లి ,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

లేబర్ కోడ్ ,విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బబ్బుపల్లి అనురాధ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తెలుగు తల్లి విగ్రహం వద్ద రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ప్రజా వ్యతిరేక లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన బిల్లు విద్యుత్ సవరణ బిల్లులు అమల్లోకి వస్తే మండలాల్లో పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటివరకు పొందుతున్న హక్కులు చట్టాలు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యజమానులు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయు చుకుంటాయని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుండి తీసేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, తుటి వెంకటేశం, గద్దమీది నరసింహ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ఎరుకల స్వామి గౌడ్, నాయకులు లక్ష్మీ నరసింహ ,కసిర బోయిన శ్రీశైలం, మల్లేశం, అంగన్వాడి యూనియన్ నాయకులు జ్యోతి, శంకరమ్మ ,సునీత, అనిత, ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా నాయకులు ఉపేందర్, ఎండి హుస్సేన్, మాధవి, స్వాతి, నాయకులు సంతోష్ గౌడ్, స్వప్న ,శంకర్ ,కరుణాకర్ ,గౌరయ్య, నరసింహులు, పరశురామ్, లక్ష్మీ, మాధవి ,ఆంజనేయులు, మధు, రాజయ్య పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



తుర్కపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం చిన్న లక్ష్మాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులతో 7.5 లక్షల విలువ గల సిసి రోడ్డు పనులను ఎస్సీ కాలనీలో సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేక నిధులతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముడావత్ పార్వతి చిన్న నాయక్, వార్డు సభ్యులు నరేష్ , సరిత రమేష్, సునీత నవీన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, గ్రామ యువకులు నరేష్ నాయక్, మోత్కుపల్లి రవి, నాగరాజు, స్వామి, వంశీ, బాలకృష్ణ, శ్రీను, పోచయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలి



మర్రిగూడ /గట్టుప్పల, ఫిబ్రవరి 12: ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం గట్టుప్పల మండల కేంద్రంలో సిఐటియు, ఐఎఫ్‌టియు మరియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని కోరారు. ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన విత్తన, విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, వీవోఏలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అందరికీ కనీస వేతనం రూ.26,000 నిర్ణయించాలని, ఆశా వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం అమలు చేయాలని, సెర్ప్ ద్వారా కనీస వేతనం ఇవ్వాలని తెలిపారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పరిరక్షించాలని, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులపై అధికారుల వేధింపులను అరికట్టాలని, ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని కోరారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ఐఎఫ్‌టియు, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నాయకులు గద్దం నరసింహ, వల్లూరి మల్లేశం, కే. సత్యనారాయణ, రైతు కూలీ సంఘం నాయకులు బాలం యాదయ్య, వరికుప్పల వెంకన్న, రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కర్నాటి సుధాకర్, చేనేత సంఘం రాష్ట్ర నాయకులు కర్నాటి వెంకటేశం, రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, మైనార్టీ నాయకులు ఎండి. రబ్బాని, గీత కార్మిక సంఘం నాయకులు పెద్దగాని నరసింహ, టి. సైదులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కక్కునూరి రాము, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఏర్పుల సైదులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు నీల జ్యోతి, ఇడెం లలిత, భవాని, రాణి, డివైఎఫ్ఐ నాయకులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాల భవన నిర్మాణ ప్రారంభం



. రాజాపేట ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మహిళా సంఘాల భవన నిర్మాణ కార్యక్రమం లో భాగంగా సోమారం గ్రామంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఎం జి ఎన్ జి ఎస్ పథకం ద్వారా మంజూరైన సుమారు పది లక్షల వ్యయంతో భవన నిర్మాణముకు గురువారం సర్పంచ్ గొలుసుల అనూష యాకుబ్ భూమి పూజ చేపట్టగా అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు ప్రజలు మహిళలు పాల్గొన్నారు. సర్పంచి గొలుసుల అనూష యాకూబ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక నిధులు అందిస్తూ సమస్యలు పరిష్కరి స్తున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మరింత ప్రత్యేక గుర్తింపునిస్తూ మహిళలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ బాలరాజు,సీసీ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి మోనిక, వి బి కే లు మహిళా సంఘం సభ్యులు,వార్డు సభ్యులు బొమ్మ కంటి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ బొమ్మ కంటి జంపయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు శీలం చంద్రారెడ్డి, గ్రామస్తులు గిరిరాజు స్వామి,ఎండి అంక్షావలి,జంగా అమృతమ్మ, జంగ శ్రీను,జంగ ఎల్లయ్య, పెరమళ్ల రాజు పాల్గొన్నారు.

## యూరియా ఆన్లైన్ యాప్ తో రైతుల తప్పని తిప్పలు

మునగాల, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :



యూరియా ఆన్లైన్ యాప్ తో రైతులు తప్పని తిప్పలు ఎదుర్కొంటున్న సంఘటన మునగాల మండలంలో చోటుచేసుకుంది. రైతులు తెలుపుతున్న వివరాల ప్రకారం గతంలో యూరియా కి ఆధార్ పాస్ పుస్తకం ఆధారంగా ఇచ్చే యూరియా యాప్ ఆధారంగా పెట్టడంతో ఏ ఒక్కరికి సక్రమంగా అందడం లేదన్నారు. పాస్ పుస్తకాలు ఆన్లైన్లో ఉన్నప్పటికీ పొందలేని పరిస్థితి నెలకొన్నది అన్నారు. మండలంలోని రైతులు స్మార్ట్ ఫోన్లు లేకపోవడం ఫోన్ లపై అవగాహన లేకపోవడంతో ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని పలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్లైన్లో పెట్టిన వెంటనే సెకండ్లలో మాయం కావడంతో చిన్నా సన్నగా రైతులు స్మార్ట్ ఫోన్ పై అవగాహన లేని వారు తీసుకో లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వం గతంలో మాదిరిగా రైతులకు సక్రమంగా యూరియాను అందించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. మండల వ్యాప్తంగా నాలుగు సొసైటీలు, పలు ఫర్టిలైజర్ దుకాణాలు ఉన్నప్పటికీ మండల రైతులకు యూరియా అందుబాటులో లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు యాప్ నిషేధించి యూరియా సక్రమంగా అందించి రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## అంగన్వాడి భవనానికి శంకుస్థాపన ....గ్రామాభివృద్ధికి కృషి చేస్తా

కొండమల్లేపల్లి,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:



గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్ అన్నారు. గురువారం మండలపరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో పంచాయతీరాజ్ ఏఈ ఇందిర,సెక్రటరీ సరస్వతి,గ్రామ పాలకవర్గంతో కలిసి నూతన అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతామని, ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానన్నారు.ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం జ్యోతి,వార్డు సభ్యులు కూర దేవేందర్,భూతరాజు లక్ష్మయ్య,ఇంద్రకంటి సత్యనారాయణ,ఇస్లావత్ సురేష్,తోట నరసింహ,నీలా శివయ్య,భాస్కర్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల ర్యాలీ



అనంతగిరి ఫిబ్రవరి 12 ప్రభాత వార్త:

సీఐటీయూ యూనియన్ మండల అధ్యక్షుడు డేగ హనుమంతు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో,ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని,లేబర్ కోడ్లు,హైర్ అండ్ ఫైర్ విధానాలతో కార్మికుల హక్కులు దెబ్బతింటాయని ఆరోపించారు.కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,కార్మిక సంక్షేమంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాజ్యాంగ పరిరక్షణ,రిజర్వేషన్ల పరిరక్షణ, కమిటీ ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుకోవడం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం,సామాజిక న్యా యం,మత సామరస్యం, ఫెడరలిజం వంటి వాటి కోసం పోరాటం చేయాల్సిన అవసరముందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గుండు సురేష్,ఇరుగు సత్యనారాయణ,మట్టపల్లి వీరబాబు,ఉపేందర్,విజయ్,శ్రీనివాస చారి,కిరణ్,పద్మా పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న కార్మిక నాయకులు

**తిరుమలగిరి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త.**

నరేంద్ర మోడీ తెచ్చిన 4, లేబర్ కోడ్ కు వ్యతిరేకంగా గురువారం జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ ముందు నిరసన కార్యక్రమం సిపిఐ. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి, సిపిఎం, ఎం సి పి ఐ యు పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు ఎల్లంల యాదగిరి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకుడు పోలేబోయిన కిరణ్, సిపిఎం మండలం నాయకులు వనం సోమయ్య, ఎం సి పి ఐ యు నియోజకవర్గం ఇంచార్జి నలుగురి రమేష్ లు మాట్లాడుతూ కార్మిక హక్కులను ఉద్యోగ భద్రతను హరించే నాలుగు లేబర్ కోడ్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేసినారు. కార్పొరేట్లకు దేశ పారిశ్రామిక రంగాన్ని కట్టబెట్టడానికి అడ్డంకిగా ఉన్నాయని , కార్పొరేట్ల ప్రయోజనాలు నెరవేర్చాలంటే 29 చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి



అమలు చేయుటకు పూనుకున్నది. ఇప్పటికే దేశంలోని పారిశ్రామిక రంగం పూర్తిగా ప్రైవేటు, కార్పొరేటు,కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ గుప్పెట్లోకి వెళ్లిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శీదీ పైహద్, పట్టణ కార్యదర్శి రావుల పురుషోత్తం, అంజయ్య,అంత్తయ్య, యానాల నాగిరెడ్డి, సోమయ్య, వెంకన్న, సోమక్క, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

**నూతనకల్..ఫిబ్రవరి 12 ప్రభాతవార్త..**

. గ్రామంలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ కాస నరేందర్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో రాత్రి గ్రామంలో దోమల నివారణ మందులను పిచికారి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తమ ఇంటి పరిసరాలలో నీరును నిల్వ ఉంచకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న వార్డు సభ్యులు పోడేటి సతీష్ బొమ్మ కంటి వెంకటరత్నం పట్టేటి లక్ష్మయ్య వనం నాగరాజు రేసు సతీష్ గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## 13వ వార్డు ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట టౌన్, ఫిబ్రవరి 12,12 ప్రభాతవార్త.**

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 13వ వార్డులో నిన్న జరిగిన ఘటనపై తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు., బుధవారం పోలింగ్ సమయంలో కారు ఎక్కేందుకు వెళ్తున్న సమయంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ వట్టె జానయ్య యాదవ్ కుమారుడిపై దాడి జరగడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటన పోలీస్ శాఖకు కళంకమని వ్యాఖ్యానించారు. పోలీసులు చట్టానికి లోబడి, నిష్పక్షపాతంగా విధులు నిర్వర్తించాలని, ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించరాదని హితవు పలికారు.అగ్రవర్ణ పార్టీల నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ని బెదిరించాలనే ఉద్దేశంతో ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ చేస్తుందని, మూడు ప్రధాన పార్టీల



మధ్య పోటీ ఉన్నప్పటికీ టిఆర్పీకి ప్రజాభిమానము పెరుగుతోందని తెలిపారు. .ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్ గారు, సూర్యాపేట మహిళా అధ్యక్షురాలు కొన్నెమంజుల గౌడ్ , ప్రధాన కార్యదర్శి నారాయణదాసు కవిత , సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు కుంభం నాగరాజు , ప్రధాన కార్యదర్శి ఏశబోయిన మల్లేష్ , పెన్పహాడ్ మండల అధ్యక్షుడు ఆవుల అంజయ్య , మాజీ మార్కెట్ చైర్మన్ మురళి మనోహర్ , రంగన్న, వర్మ , గోపి , రంప శ్రీదేవి , తండు నాగలక్ష్మి ్ర , వాల్మీకి దీపమాల , కంటేకర్ రఘు మోహన్ , నెలచర్ల మధు ప్రజాపత, బోడపట్ల మధు , సురేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసానికి దోహదం

**మోతె, ఫిబ్రవరి 12 ప్రభాత వార్త.**



.క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని మామిల్లగూడెం గ్రామంలో శ్రీకృష్ణ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంప్రదాయ క్రీడలను ప్రోత్సహించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నాగమణి వీరస్వామి, గుండ్ల చంద్రకళ, అరుణ కిషన్ రావు, ఉపసర్పంచ్ వెంకటరెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకన్న, మాజీ సర్పంచ్ జానీపాషా, శ్రీ వెంకటేశ్వర విద్యాసంస్థ చైర్మన్ జానిమియా,కొరివి సైదులు,గంగరాజు, చిరంజీవి, రమేష్ ,నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చందర్ గౌడ్ ఘనంగా జన్మదిన వేడుకలు.


**. ఆత్మకూర్ ఎం ఫిబ్రవరి 12 ప్రభాత వార్త.**



ఆత్మకూర్ యం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు కార్యకర్తలు కేక్ కట్ చేసి కాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి సు ధనలక్ష్మి ్ర మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి టిఆర్ఎస్ నాయకులు గ్యాస్ ఇంద్రారెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షురాలు సోలిపు్నర, కోరే బిక్షపతి జి సత్తయ్య వార్డు మెంబర్లు గట్టు విశాల్, గడ్డం సతీష్, నాయకులు ఎలిమినేటి ఎలేందర్ ఎండి అజీముద్దీన్, లోడి శ్రీను మజ్జిగ రాంబాబు, నాది రాజు గౌడ్, సుంకరి పరుశరాములు, వెంకట్ రెడ్డి, కోల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## కౌంటింగ్ కు ఏర్పాట్లు పూర్తి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**



హాలియా మున్సిపాలిటీకి బుధవారం జరిగిన ఎన్నికల ఫలితాలకు గాను కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేశామని సహాయ ఎన్నికల అధికారి, హాలియా కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కౌంటింగ్ కోసం మిర్యాలగూడలోని అవంతిపురం మార్కెట్ యార్డులో అన్ని ఏర్పాటు పూర్తి చేశారు. హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను ఒక వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నికలు నిర్వహించారు. 11 వార్డులకు ఒకేసారి 11 టేబుల్ స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కాగా మొదటి రెండు గంటలు 10 గంటల వరకు ఒకేసారి అన్ని వార్డుల ఫలితాలు తేలనుంది. మొదటి గంట బిండేల్ గా కట్టి తరువాత ఆయా పార్టీలకు వచ్చిన ఓట్లను లెక్కించనున్నట్లు తెలిపారు. కౌంటింగ్ లో పాల్గొనే ఆయా పార్టీల కౌంటింగ్ ఏజెంట్లు 6:30 లోపు వారికి జారీ చేసిన పాసులతో హాజరుకావాలని తెలిపారు. పాసులు లేని వారిని కౌంటింగ్ హాల్లోకి అనుమతించడం జరగదు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఫలితాలు పై ఉత్కంఠ నెలకొంది. కౌంటింగ్ ఏర్పాట్లను గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ పరిశీలించారు.

## గ్రామపంచాయతీ కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం.

ఆత్మకూరు ఎం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త. .ఆత్మకూరు ఎం మండలంలో పుల్లాయి గూడెం గ్రామపంచాయతీలో పనిచేస్తున్న వర్కర్ జోగు పారిజాత,అత్తమ్మ,జోగు లక్ష్మమ్మ, అనారోగ్య కారణాల వల్ల కుటుంబానికి సర్పంచ్ 19000 ఆర్థిక సాయం చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరంబుల రామలింగయ్య పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

## ఏఐఎస్ఎఫ్ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి:

**ముదిగొండ మురళి కృష్ణ**

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 12:**

ఏఐఎస్ఎఫ్ 24వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం హాలియాలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ అనేక త్యాగాలు, చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ భారతదేశ స్వాతంత్ర పోరాటంలో, స్వాతంత్రం అనంతరం అందరికీ విద్య అందుబాటులో ఉండాలని, శాస్త్రీయ విద్యా విధానం అమలు చేయాలని, కామన్ విద్యా విధానం అమలు చేయాలని, అధిక ఫీజులు, అధిక డొనేషన్లకు వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ విద్యను కార్పొరేటీ కరణ,కాషాయీకరణ చేయాలని చూస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నూతన విద్యా విధానం అనేది బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేసే విధంగా ఉందని,లౌకికవాద దేశంలో కాషాయీకరణ చేయడం అనేది సమంజసం కాదని అన్నారు. నూతన విద్యా విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, వికసిత్ భారత్ శిక్ష అభియాన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని, వచ్చే బడ్జెట్లో విద్యకు కనీసం 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్ సమస్యలకు నిలయాలుగా మారాయని వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. ఈ మహాసభలలో విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు, జిల్లాలో ఉన్నటువంటి విద్యార్థుల సమస్యలు పై చర్చలు చేసి ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు, సంఘం రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, మేధావులు,విద్యావంతులు, వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొంటారని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ శోభన్ బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు అనిల్, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కమిటీ సభ్యులు రమేష్, శ్రీధర్, గణేష్ బాబు, శ్రీకాంత్, అనిల్, మహేష్, చిరంజీవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

